

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 26-12-2025 పేజీలు : 18


# రుషికొండ పై తీసుకున్న నిర్ణయం పునరాలోచించాలి..



2వ పేజీలో

# కళారూపాలకు వేదికగా విశాఖ..

- నాటకాలను ప్రోత్సహిస్తున్న రైటర్స్ అకాడమీ సేవలు అభినందనీయం..
- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు
- ఆకట్టుకున్న 'కన్యాశుల్కం' సంక్షిప్త నాటక ప్రదర్శన



2వ పేజీలో

# నేటి నుండి రైల్ టికెట్ ధరలు పెంపు

(వార్త 6వ పేజీలో )

# మత్స్యకారుల సమస్యలు పరిష్కరించవారే కరువాయే..



3వ పేజీలో




# రుషికొండ పై తీసుకున్న నిర్ణయం పునరాలోచించాలి..

**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** రుషికొండ ప్యాలెస్ విషయంలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలనివిశాఖ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొనడంతో కూటమి సర్కార్ ఈ వ్యవహారంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటుందనే విషయం స్పష్టం అవుతుంది. మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి సందర్భంగాపార్క్ హోటల్ ఎదురుగా ఉన్న వాజ్ పేయ్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం లేపుతున్నాయి.వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రుషికొండ ప్యాలస్ విషయంలో ఏ నిర్ణయం తీసుకోవాలనే విషయంపై కూటమి సర్కారు తర్జనభర్జనలు పడుతుంది.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అదే వైసీపీకు అనుకూలంగా ఉండకూడదు అనేది సర్కార్ ఆలోచన.అందుకే ప్రభుత్వం దీనిని ప్రభుత్వ అవసరాలకు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.స్టార్ హోటల్స్ కు ఈ ప్యాలెస్ ను అప్పగించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ప్యాలెస్ విషయంలో ఏమి చేయాలి అనే దానిపై సర్కారు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీ ఈ ప్యాలెస్ ను స్టార్ హోటల్స్ కి అప్పగిస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం కలిసి వస్తుందని తమ అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. అయితే ఇదే తమ తుది నిర్ణయం కాదని మరొకసారి ఆలోచించి ఏమి చేయాలి అన్నదానిపై స్పష్టంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందని ఆ కమిటీ పేర్కొనడం జరిగింది. ఋషికొండ ప్యాలెస్ విషయంలో ఈ కమిటీ తన నిర్ణయాన్ని తెలియజేయడంతో విమర్శలు వచ్చి పడుతున్నాయి.విపక్ష పార్టీల నుంచి విమర్శలు వస్తే పర్లేదు కానీ కూటమి ప్రభుత్వంలో ఉన్న బిజెపి నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తం కావడం ఇప్పుడు దుమారం రేపుతుంది.కోటిమ ప్రభుత్వం ఏకపక్షం గా వ్యవహరిస్తూ ఈ ప్యాలస్ పై నిర్ణయం తీసుకుంటే అది చాలా వివాదాలు ఇస్తుందని బిజెపి నేతలు సూచాయిగా విమర్శలు చేస్తున్నారు.ప్యాలస్ వ్యవహారంలో ఏ నిర్ణయం తీసుకున్న ఆ క్రెడిట్ జగన్మోహన్ రెడ్డికి వెళ్ళకూ డదని ఆలోచించిన ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన ఆ ప్యాలస్ ప్రజలకు దూరం చేయడానికి స్టార్ హోటల్స్ కు అప్పగించడం ఎంతవరకు సబబు అని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు.మాజీ ప్రధాని వాజ్పేయి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఈ ప్యాలెస్ విషయంలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టినట్లు తెలియజేశారు.ఆ ప్యాలెస్ ను ఏమి చేయాలనే దానిపై తుది నిర్ణయం తీసుకునే ముందు స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను ప్రభుత్వం కచ్చితంగా పరిగణలోకి తీసుకోవాలని ఆయన పేర్కొనడం జరిగింది.స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అభిప్రాయాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు.ఋషి కొండను ఆదాయం కింద చూస్తే సమస్యలు వస్తాయని ఆయన హెచ్చరించారు.విశాఖ అంటే సాఫ్ట్వేర్ పెట్టుబడులే కాదు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.ఆ ప్యాలెస్ ను హోటళ్లకు కేటాయించడం అంటే సామాన్యుడిని దూరం చేయడమేనని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏదైనా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ప్రజాప్రతినిధులను ముందుగా సంప్రదించాల్సి ఉంటుందని

> • హోటళ్లకు కేటాయిస్తే విమర్శలు తప్పవు
> • ఆధ్యాత్మిక కేంద్రంగా విశాఖను అభివృద్ధి చేయాలి
> • ఋషికొండ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని తెలుసుకోవాలి
> • ఈ విషయంలో ఏకపక్ష నిర్ణయం తగదు
>
> **- బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**

పేర్కొన్నారు.కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవనాలు వేరే వాళ్లకు ఆదాయ వనరులుగా అప్పగిస్తే మరిన్ని సమస్యలు వచ్చి పడతాయని ఆయన స్పష్టం చేస్తున్నారు.ఆరేళ్లుగా రుషి కొండ మూసి ఉందని,అక్కడ ఉన్న ప్యాలెస్ విషయంలో ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఇదిలా ఉండగా అటు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ ప్యాలెస్ వ్యవహారంలో కూటమి సర్కార్ ను కార్నర్ చేస్తున్నాయి.వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఉన్న కక్షతో ఈ ప్యాలెస్ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి.కూటమి సర్కారు అధికారంలోకి వచ్చి కొన్ని నెలలు గడుస్తున్నప్పటికీ కూడా ఈ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలియాపన చేస్తూ ఉండటం చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్న అది ప్రభుత్వానికి ఉపయోగపడాలి అలాగే ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉండాలని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.అంతేగాని ఎవరి మీద ఉన్న కక్షతో లేదా కోపంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ను హోటళ్లకు అప్పగిస్తే ఊరుకునేది లేదని ప్రతిపక్ష పార్టీలు కూడా ధ్వజమెత్తుతున్నాయి. ప్యాలస్ విషయంలోప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కూడా ప్రభుత్వానికి అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. దీనిపై సర్వత్ర విమర్శలు వస్తూ ఉండటంతో బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పందించారు.తన అభిప్రాయం స్పష్టంగా తెలియజేశారు.స్థానిక ప్రజా ప్రతినిధులను పక్కనపెట్టి ప్యాలెస్ విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న అది పెద్ద చర్చకు దారితీస్తుందని ఆయన చెప్పకనే చెప్పారు. ఆయన వ్యాఖ్యలతో కూటమి సర్కార్ పార్టీలలో నేతల మధ్య సఖ్యత చెడిందనే ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే జనసేన పార్టీ చాలా విషయాలలో టిడిపి నేతలు తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని బహిరంగంగానే తెలియజేస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ కు కూడా ఫిర్యాదు చేశారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని, కూటమి సర్కార్ ఎంతో కష్టపడి రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తూ ఉంటే ఈ సమయంలో టిడిపి తో నేరుగా గొడవలు పడటం సరికాదంటూ, సర్దుకు పోవాలని సూచించినట్లు తెలుస్తుంది. దీంతో జనసేన నాయకులు నెమ్మదించారు.ఇప్పుడు బిజెపి వంతు వచ్చింది. ఇప్పుడు నేరుగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వం పై సుతి మెత్తగా ధ్వజమెత్తారు.చెప్పాల్సిన రీతిలో చెప్పారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలతో కూటమినేతలలో సఖ్యత లేదన్న విషయం మరోసారి స్పష్టం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.విష్ణుకుమార్ రాజు చెప్పినట్లుగా ఆ ప్యాలెస్ విషయంలో ఏకపక్షంగా వెళ్లకుండా స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుని ముందుకు వెళుతుందా లేదా అనేది వేచి చూడాలి.



# కళారూపాలకు వేదికగా విశాఖ..

**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** విశాఖ ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ కళారూపాలకు వేదికగా మారుతుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మద్దిలపాలెం, కళాభారతిలో జరిగిన కన్యాశుల్కం నాటక ప్రదర్శనను ముఖ్యఅతిథిగా విచ్చేసిన గంటాతో పాటు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ప్రముఖులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా ప్రసంగిస్తూ విశాఖలో నాటకాల ప్రదర్శనకు కళా వేదిక లేని లోటు తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మాదిరిగా ఒక వేదిక ఇక్కడ కూడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ కళాకారులను గుర్తించి నగదుతో వారిని రైటర్స్ అకాడమీ సత్కరించడం అభినందనీయం అన్నారు. నాటకాలకు ఆదరణ కరువవుతున్న తరుణంలో కన్యాశుల్కం నాటకాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నిర్వాహకులు రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఏడాది రైటర్స్ అకాడమీ, లీడర్ సంయుక్తంగా తల్లి విల్లూరి రాములమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపడుతున్నామని 2017లో ప్రజా కవి వంగపండుకు, తర్వాత సీనియర్ పాత్రికేయులు ఏబీకె ప్రసాద్, తదితరులకు జీవిత సాఫల్య పురస్కారం కింద రూ.1 లక్ష అందజేశామన్నారు. గత ఏడాది అంతర్జాతీయ నాటకాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. చిన్నారులకు తెలుగును ప్రోత్సహించడం కోసం వారిని కళా రంగంలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కన్యాశుల్కం నాటకంలోని కళాకారులందరూ చదువుకున్న వారు ఉన్నారని, చిన్నారులను కూడా భాగస్వామ్యం చేశామన్నారు. ఈ నాటకాన్ని వీక్షించడానికి విదేశాల నుండి కూడా వచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా సీనియర్ నటులు బగాది వెంకట అప్పలనాయుడు, బొట్టా వేణుగోపాలరావు, నక్కా పట్టాభి రామారావు, కె.మంగాదేవి సేవల్ని కొనియాడుతూ జీవిత సాఫల్య పురస్కారాలతో పాటు రూ.25వేలు చొప్పున నగదును అందజేశారు. కళాభారతిలో ఆకట్టుకున్న 'కన్యాశుల్కము' సంక్షిప్త నాటక ప్రదర్శనకళాభారతిలో గురువారం నిర్వహించిన 'కన్యాశుల్కము' సంక్షిప్త నాటక ప్రదర్శన అందర్నీ అలరించింది. మహాకవి గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకానికి సంక్షిప్తంగా పేరి రవికుమార్ దర్శకత్వంలో ప్రదర్శించిన కన్యాశుల్కం నాటకాన్ని చూసిన ప్రేక్షకులు చప్పట్లతో హోరెత్తించారు. కన్యాశుల్కం ప్రదర్శనను రైటర్స్ అకాడమీ అధ్యక్షులు, 'లీడర్' ఎడిటర్ వీవీ రమణమూర్తి, సంచాలకులు మేడా మస్తాన్ రెడ్డి పర్యవేక్షించారు. కాగా ఈ ప్రదర్శనంలో అంతా కొత్తవారే నటించడం గమనార్హం. డాక్టర్ పేరి రవికుమార్ గిరీశంగా, డాక్టర్ డీవీ సూర్యారావు గురజాడగా, డాక్టర్ కేఎస్ఎన్ మూర్తి సౌజన్యరావు పంతులుగా, అగ్ని హోత్రావధాన్లుగా పిల్లా రమణమూర్తి, రామప్పంతులుగా సీవీఆర్ మూర్తి, వెంకమ్మగా రాధారాణి, మధురవాణిగా సుప్రియ, బంట్రోతుగా మేడా మస్తాన్‌రెడ్డి, కరటక శాస్త్రిగా ఎంసీహెచ్ చిన సూర్యనారాయణ, లబ్ధావధానులుగా 'లీడర్' రమణమూర్తి, వెంకటేశంగా రియాన్ష్, బుచ్చమ్మగా సునీత, పూటకూళ్లమ్మగా శివజ్యోతి పాత్రలలో జీవించి ప్రేక్షకులను మెప్పించారు.నాటకంలో ఆకట్టుకున్న చిన్నారి రియాన్ష్ నటన..కన్యాశుల్కం నాటకం ఎక్కడ ప్రదర్శించినా వెంకటేశం పాత్రకు సహజంగానే పెద్దలే నటించేవారు. కాని ఆ పాత్రలో పదేళ్ల వయస్సున్న రియాన్ష్ అందర్నీ మెప్పించాడు. వయస్సుకు తగ్గట్టు అదే వయస్సున్న పాత్రకు అంతే వయస్సున్న రియాన్ష్‌ను వేదిక మీదకు తెచ్చి నిర్వాహకులు అందరినోటా ఔరా అనిపించారు. ప్రదర్శనలో గిరిజన బాలికలు ప్రదర్శించిన థింసా నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. బాలనటులు ఆశిత, అవన్ నటించిన యమదొంగ స్కిట్ కూడ ప్రేక్షకులు ఈలలు వేసేలా చేసింది. ప్రేక్షకులకు కూపన్‌లు అందచేసి నిర్వాకులు శభాష్ అనిపించుకున్నారు. టీ టెఎం, అల్పాహారం అంటూ వచ్చిన వారందర్నీ సంతోష పరిచారు. ప్రతి గంటకు ఒకసారి లక్కీడిప్ నిర్వహించారు. విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రత్యేక ఆకర్షణగా యూట్యూబ్ స్టార్స్...సోషల్ మీడియా రీల్స్‌లో పేరుగాంచిన శరత్ నల్లా, నిషా శరత్‌లు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మోస్ట్ ఇన్‌ఫ్లూయర్స్‌గా పేరొందిన ఈ ప్రేమ జంట క్రిస్మస్ రోజున వేదిక పైకి వచ్చి అలరించారు. వీరి వీడియోలు ఎంతగా ప్రజాదరణ పొందాయో అందరికీ తెలిసిందే. దీంతో వీరితో ఫొటోలు దిగేందుకు అంతా ఉత్సాహ పడ్డారు. ఇదిలా ఉంటే గతానికి బిన్నంగా అంతా కొత్త నటులతో ప్రదర్శించిన గురజాడ కన్యాశుల్కం మరోమారు ప్రేక్షకాదరణ పొందింది. దాడి వీరభద్రరావు, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ప్రేమ సమాజం మాజీ చైర్మన్ బుద్ధ శివాజీ, పద్మ పూజిత ఆటో ఫైనాన్స్ చైర్మన్ బసవరాజు, సన్ ఇంటర్నేషనల్ శ్రీకాంత్, కళాభారతి అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు, కార్యదర్శి జి ఆర్ కే ప్రసాద్, సిరి ఆటో ఫైనాన్స్ శ్రీనివాస్, పైడా కృష్ణ ప్రసాద్, విజయ నిర్మాణ సంస్థ అధినేత విజయ్ కుమార్, వంకాయల శ్రీరామ్, ఏవీ రమణ, ప్రముఖులు, కళాభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## టిడిపి నూతన కార్యవర్గానికి ఎం.పి. ఎం.శ్రీభరత్ శుభాకాంక్షలు



**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** విశాఖ లోక్ సభ నియోజకవర్గ టిడిపి నూతన కార్యవర్గానికి విశాఖ ఎంపీ మతుకుమల్లి శ్రీ భరత్ శుభాకాంక్షలు తెలిపారు పార్టీ అధిష్టానం నూతన కమిటీని ప్రకటించిన తర్వాత తొలిసారి ఎం.పి.శ్రీభరత్ ను గురువారం ఉదయం ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిసి వీరంతా కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజవర్గం నుంచి పదవులు పొందిన వారిలో పార్టీ ఉపాధ్యక్షులు కోటా నరేష్, కార్యనిర్వహక కార్యదర్శి కొల్లి ఏడుకొండలు, ఆఫీస్ కార్యదర్శి బండారు అప్పారావు, అధికారప్రతినిధులు పిలకా శ్రీదేవి, షేక్ బాబ్జీ, కార్యదర్శి అన్ను సుమిత్ర వున్నారు ఎం.పి శ్రీభరత్ ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నెరవేర్చాలని, ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిలా సేవలందించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక భూమిక పోషించాలన్నారు.

## ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా కామర్స్ మేనేజ్మెంట్ విభాగపు ఆచార్యులు ఆచార్య జాలాది రవి నియమితులయన సందర్భంగా ఏ యూ పాలిటిక్స్ అండ్ పబ్లికేషన్ హెడ్ ప్రొఫెసర్ పెటేటి ప్రేమానందం, తదితరులు అభినందనలు తెలిపారు. ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, అధికారులు వున్నారు.

## సెప్టిక్ ట్యాంక్ లో పడి బాలిక మృతి

**అనందపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ముచ్చర్ల పంచాయతీల గల వైయస్సార్ కాలనీలో నివాసం ఉంటున్న లెంక అప్పలరాజు అతని తమ్ముడు గణేష్ ఇతని కుమార్తె ఢిల్లీశ్వరి (3) ఎప్పటిలాగే కాలనీ వీధిలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదం సాత్తు సెప్టిక్ ట్యాంక్ లో పడిపోవడంతో బాలిక నీ గమనించలేదు బాలిక తండ్రి అయిన గణేష్ ఒంటిగంట ప్రాంతంలో చుట్టుపక్కల వెతకగా సెప్టిక్ ట్యాంక్ లో పడి ఉన్న తన కుమార్తెను చూసి బయటికి తీసి సంఘీ వలస దగ్గర ఎన్నారై హాస్పిటల్లో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు ఈ విషయమై గణేష్ అన్న అయినటువంటి లెంక అప్పలరాజు ఫిర్యాదు మేరకు ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం ఏ ఎస్ ఐ బాలాం నాయుడికి అప్పచెప్పారు.

## క్రిస్మస్ వేడుకల్లో కాకి గంగరాజు




**ఆరిలోవ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డులో ఉన్న వివిధ చర్చిల్లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 18 చర్చిలకు స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యేసుక్రీస్తు ప్రజలందరికీ తన బోధనతో ప్రేమను, శాంతిని ప్రబోధించారన్నారు. ఏసుప్రభు యొక్క బోధనలలో మన జీవితాలకు సంబంధించి కొన్ని ఏసు చూపిన ప్రేమ మయ మార్గంలో అందరూ నడిచి జీవితాలను సార్ధకం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, గాడి సత్యం,రంగాల మంగరాజు, పచ్చిపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేవారే కరువాయే

- సముద్ర తీరం వెంబడి ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వ్యర్ధాల వలన తీవ్ర నష్టం
- రింగ్ నెట్స్ వలలను పూర్తిగా కట్టడి చేయాలి
- సరిహద్దు దాటి వస్తున్న మర బోట్లు
- సముద్ర తీరం వెంబడి ముంబాయి తరహాలో రక్షణ గోడ నిర్మించాలి
- ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పెంచాలని వినతి



**పద్మనాభం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** భీమిలి లో ఉన్న సంప్రదాయ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే వారు కరువయ్యారని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలో వివిధ కారణాలతో మత్స్య సంపద తగ్గిపోతుందని, తద్వారా భవిష్యత్తు తరాలకు మత్స్య సంపద అంతరించిపోయే ప్రమాదం ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మత్స్య సంపద తగ్గిపోవడంతో వలన మత్స్యకారులు వాళ్లకు చేతకాని వృత్తులలో పనిచేస్తున్నారు. ఇంకొంతమంది మత్స్యకారులు కుటుంబాలను విడిచిపెట్టి వలస వెళ్ళిపోతున్నట్లు స్థానికంగా ఉన్న మత్స్యకారులు తెలిపారు.

### సముద్ర తీరం వెంబడి ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వ్యర్ధాల వలన తీవ్ర నష్టం

సముద్ర తీరం వెంబడి ఉన్నటువంటి కెమికల్ ఫ్యాక్టరీ ద్వారా వస్తున్న వ్యర్థాలను సముద్రంలో కలిపేస్తున్నారు. ఇలా సముద్రతీరంలో కలుస్తున్న వ్యర్ధాల వలన మత్స్య సంపద తగ్గిపోవడం జరుగుతుందని మత్స్యకారులు దుఃఖిస్తున్నారు. సముద్ర తీరం వెంబడి ఉన్న ఈ కెమికల్ ఫ్యాక్టరీలపై గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేసామని, కానీ ఈ ఫిర్యాదులను పట్టించుకునే నాధుడే లేకపోయాడని పేర్కొన్నారు. మత్స్యకారులందరూ సముద్రంలోకి వెళ్లి వేటాడుకుని, తద్వారా వచ్చిన ఆదాయంతో పూట గడుస్తున్నామని, అలాంటి మాకు సముద్రతీరంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వ్యర్ధాలను సముద్రంలో విడిచిపెట్టి మత్స్యకారుల పొట్టపై కొడుతున్నారని బాధను వ్యక్తపరిచారు.

### రింగ్ నెట్స్ వలలను పూర్తిగా కట్టడి చేయాలి

సముద్రంలో వేట కొనసాగిస్తున్న కొన్ని గ్రామాల మత్స్యకారులు రింగ్ నెట్స్ వలలను ఉపయోగించడం కారణం చేత అమ్మకానికి పనికిరాని చిన్న చేపలు చనిపోతున్నాయని తెలిపారు. దీని ద్వారా మత్స్య సంపద తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. 2020వ సంవత్సరంలో 14 గ్రామాలకు చెందిన మత్స్యకారులు రింగ్ నెట్స్ వలలను పూర్తిగా నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఆశ్రయించినట్లు తెలిపారు. అయితే 2022వ సంవత్సరంలో హైకోర్టు రింగ్నట్స్ వలన పూర్తిగా నిషేధించాలని తీర్పు కూడా ఇవ్వడం జరిగిందని, హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ సముద్ర తీరం వెంబడి ఉన్న కొంతమంది మత్స్యకారులు ఇప్పటికీ రింగ్ నెట్స్ వలలను ఉపయోగించి మత్స్యకార సంపదలు నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రుషికొండ మెరిన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రింగ్ నెట్స్ వలలను ఉపయోగిస్తున్న మత్స్యకారుల వద్ద నుండి రింగ్ నట్స్ వలలను స్వాధీనం చేసుకున్నారని, అయినప్పటికీ రింగ్ నెట్స్ వలల వాడకం తగ్గలేదని చెబుతున్నారు. హైకోర్టు ఆదేశాలను దిక్కరించి ఈ రింగ్ నెట్స్ వలలను వినియోగిస్తున్న మత్స్యకారులపై చర్యలు తీసుకోవాలని మత్స్యకార జాయింట్ డైరెక్టర్ పి లక్ష్మణరావు దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు.

### సరిహద్దు దాటి వస్తున్న మర బోట్లు

మర పడవల మత్స్యకారులు ఐదు నాటికల్ మైళ్ళు దాటి సముద్రంలో వేట చేయకూడదని అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆదేశాలు ఉల్లంఘించి వేట కొనసాగిస్తున్నట్లు సంప్రదాయ మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మర పడవల మత్స్యకారులు అధికారుల ఆదేశాలను ఉల్లంగించి వేటను కొనసాగించడం వలన మత్స్య సంపద తగ్గి, సంప్రదాయ మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడిపోయే పరిస్థితి నెలకొందని బాధను వెల్లబుచ్చారు.

### సముద్ర తీరం వెంబడి ముంబాయి తరహాలో రక్షణ గోడ నిర్మించాలి

ముంబాయి సముద్ర తీరంలో నిర్మించినటువంటి రక్షణ గోడను భీమిలి సముద్ర తీర ప్రాంతంలో కూడా నిర్మించాలని చాలాసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని చెప్పారు. గతంలో 300 మీటర్ల దూరంలో సముద్ర తీరం ఉండేదని, కానీ ఇప్పుడు 2025వ సంవత్సరానికి పది మీటర్ల దూరానికి చొచ్చుకు వచ్చినట్లు చెబుతున్నారు. సముద్ర తీరం వెంబడి రక్షణ గోడ నిర్మించడం వలన మత్స్యకార కుటుంబాల ఆవాసాలకు రక్షణ కల్పించినట్లు అవుతుందని, అంతేకాకుండా గతంలో చాలాసార్లు వేట నుండి తిరిగి వచ్చే సమయంలో సరిపడా ప్రదేశం లేక పడవలు బోల్తా కొట్టి ప్రమాదాలకు గురవుతున్నాయని బాధను వ్యక్తపరుస్తున్నారు. రక్షణ కూడా నిర్మిస్తే ఇటువంటి ప్రమాదాల నుండి మత్స్యకారులకు విముక్తి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పెంచాలని వినతి

మత్స్యకారుల మేలుకోరి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి మత్స్యకార సహకార యోజన పథకం(పి ఎమ్ ఎమ్ ఎస్ ఈ వై) పథకం ద్వారా ఇంజిన్, బోట్, నెట్,జిపిఎస్ ఎకోసౌండర్స్, ట్రాన్స్పొండర్స్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయస్ వంటి మత్స్యకారులకు అవసరమైన సామాగ్రిపై 40 శాతం సబ్సిడీని అందించడం పట్ల సంతోషంగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా 35% సబ్సిడీని కలిపి మొత్తం మీద 75% సబ్సిడీ అందేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే మత్స్యకారులకు పూర్తిగా మేలు కలిగినట్లు అవుతుందని ఆశాభవం వ్యక్తపరిచారు. మరీ ముఖ్యంగా ఏప్రిల్ 14 నుండి జూన్ 16 వరకు 62 రోజుల విరామం సమయంలో మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మత్స్యకార భరోసా ను కూడా పెంచితే మత్స్యకారుల కుటుంబాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా మత్స్యకారు కుటుంబాలలో ఉన్నటువంటి చదువుకున్న యువకులకు లైఫ్ గార్డ్స్ కింద సముద్ర తీరంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, తద్వారా వలసలు తగ్గి మత్స్యకార కుటుంబాలు సంతోషంగా జీవించగలుగుతారని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఈ 27 నుండి జరిగే శ్రామిక ఉత్సవ్ జయప్రదం చేయండి

**ఆరిలోవ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలలో కార్మిక వర్గాన్ని భాగస్వామ్యం చేసేందుకు డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి రెండో తేదీ వరకు ఆంధ్ర యూనివర్సిటీ హై స్కూల్ గ్రౌండ్స్ నందు శ్రామిక ఉత్సవ్ జరుగు తుందని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ కోరారు. ఈరోజు జీవీఎంసీ పదో వార్డు రవీందర్ నగర్ బస్ స్టాప్ వద్ద శ్రామిక ఉత్సవ్ ఆటో ప్రచార జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలు మొట్టమొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో అందులో విశాఖలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1600 మంది కార్మిక నాయకులు హాజరవుతున్నారన్నారు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ముఖ్యంగా కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం 26 రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని తదితరంశాలపై చర్చించబోతున్నామన్నారు. అలాగే ఈనెల 27వ తేదీ నుండి కార్మికులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసేందుకు శ్రామిక ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. 27వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ హైస్కూల్ గ్రౌండ్ నందు గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు దీన్ని ప్రారంభిస్తారని దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ కళాకారుడు ప్రకాష్ రాజ్ హాజరవుతున్నారని, తర్వాత ప్రతిరోజు వారం రోజులు పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని రోజుకొక సినీ ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ మాదాల రవి, రోహిణి, రాజమురుగన్ వంటి ప్రముఖ హాజరవుతున్నారన్నారు. మహాసభల ముగింపుగా జనవరి 4వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. జిల్లా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ సిఐటియు నాయకులు నరేంద్ర కుమార్, పి శంకర్రావు, నాగరాజు, రమణ, కృష్ణవేణి, రాము, చిన్న తదితరులు పాల్గొన్నారు.






## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా మొగసాల



**చీపురుపల్లి డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మొగసాల రమేష్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు గురువారం వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీలో క్రియాశీల పాత్ర పోషించిన రమేష్ కి పార్టీ అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు. పార్టీ బాధ్యతలు మరింత పెరిగాయని, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందరరేగా రమేష్ విలేకరులకు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు, శాసన సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గొలుసు దుకాణాలపై దాడులు



**పూసపాటి రేగ, డిసెంబరు 25, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో గొలుసు దుకాణాలపై దాడులు ఆ శాఖ అధికారులు. దాడుల్లో భాగంగా మండల కేంద్రమైన పూసపాటి రేగలో అనధికారిక మద్యం దుకాణాలపై తనిఖీలను నిర్వహించగా ఓ వ్యక్తి నుంచి ఎనిమిది మద్యం సేసాలను 180 పరిమాణం గల మద్యాన్ని పట్టుకొని ఎక్సైజ్ శాఖ అధికార సిబ్బంది గురువారం స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిని అరెస్టు చేసి కోర్టు రిమాండ్ కు తరలించనున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ తెలిపారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాలలో మధ్య నిషేధించిన అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ రఘుకుమార్ హెచ్చరించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**బాడంగి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను బాడంగి మండలంలో గల అన్ని చర్చిల్లో ఘనంగా నిర్వహించారు. బాడంగి చర్చిలో జరిగిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ కండి రమేష్ పాల్గొని మాట్లాడారు. మానవ రక్షణకై క్రీస్తు ఏసు జన్మించారని, త్యాగం, సమర్పణతో కూడిన జీవితం ప్రతి క్రైస్తవుడికి అవసరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, కేండిల్ సర్వీస్‌తో వేడుకలు ముగించారు.

# అసమ్మతి సెగలు.. అసంతృప్తి జ్వాలలు

**– టీడీపీ జిల్లా కమిటీ నియామకాలపై పార్టీ శ్రేణులు పెదవి విరుపు – అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యేల అసహనం**

**విజయనగరం, డిసెంబర్ 25: మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీలో చేపట్టిన కార్యవర్గ నియామకాల పట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. కార్యవర్గ నియామకాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి పార్టీ అధిష్టానం తీసుకున్న నిర?యం వల్ల పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువగా జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జిల్లా అధ్యక్షుడు నియామకంలో తమ అభిప్రాయాలకు పార్టీ హై కమాండ్ విలువ ఇవ్వలేదని ఎమ్మెల్యేలు లోలోన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ పేరిట తమను కట్టడి చేయడం విచారకరమని వారు మధనపడుతున్నారు. కిమిడి నాగార్జునను పార్లమెంటరీ పార్టీ అధ్యక్షునిగా నియమించడం పార్టీ క్యాడర్ కు మింగుడు పడడంలేదు. దీనికితోడు జిల్లా స్థాయి పార్లమెంటరీ కార్యవర్గం కూర్పు కూడా అగ్నికి మరింత ఆజ్యం పోసినట్లయిందని ఆ పార్టీ వర్గాలే బాహాటంగా మాట్లాడుతున్నారు. పార్టీలో సీనియారిటీ, సామాజిక వర్గాల సమతుల్యం పేరిట బలమైన నేతలు, ప్రజాదరణ కలిగిన నేతలను కార్యవర్గాల కూర్పులో పార్టీ హైకమాండ్ పక్కన పెట్టిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై తప్పనిసరిగా పడుతుందని రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రతిపక్షం బలపడుతున్న పరిస్థితిని కాదనలేని నిజం. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తన అనుచర గణంతో జిల్లాను తన గుప్పెటలో పెట్టుకునేందుకు పావులు కదపుతున్నారు.

ఈ పరిస్థితుల్లో అధికారపార్టీ బలమైన సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాల్సి ఉంది. అయితే ఆ పరిస్థితి ఈ నూతన కార్యవర్గాల ఏర్పాటులో కనిపించ లేదు. జిల్లా కేంద్రం విషయానికొస్తే మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రతిపక్షపార్టీలో బలమైన నాయకులనేది వాస్తవం. అయితే టీడీపీలో జిల్లాకేంద్రంలో అంతటి స్థాయి నేతలు లేరన్నది స్పష్టం. సాధారణ ఎన్నికల ముందు టీడీపీలో చేరిన పిళ్లా విజయకుమార్, కాళ్ల గౌరిశంకర్, అవునాపు విజయ్ వంటివారు ప్రజలకు పరిచయం ఉన్న నాయకులు. ఎన్నికల తర్వాత ఆపార్టీలో చేరిన రొంగలి పోతన్న వంటివారిని కూడా పార్టీలో కొత్తగా చేరారన్న అభిప్రాయంతో ఎటువంటి గుర్తింపు కల్పించకపోవడం దారుణమనే వాదన వినిపిస్తోంది. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని చెప్పుకుంటున్నారు. మొత్తంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జిల్లా స్థాయి కార్యవర్గాల ఏర్పాటు ఆపార్టీకి లాభం కంటే నష్టాన్నే కలిగిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రేమ కరుణ,క్షమాపణ సమ్మిళతమే క్రిస్మస్ : పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్



**బొబ్బిలి, డిసెంబర్ 25: మేజర్ న్యూస్ :** ప్రేమ,కరుణ,క్షమాపణ సమ్మిళతమే క్రీస్తు జననం క్రిస్మస్ అని సైంట్ ఆంద్రూస్ లుదరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ అన్నారు.క్రిస్మస్ పర్వదిన సందరరేగా స్థానిక మహారణి పేటలో లో గల లూ ధరన్ చర్చ్ లోచర్చ్ ఏ ఈ ఎల్ సి డెలిగేట్ జె సి రాజు ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అధితులుగా హాజరైన రోటరీ ఫౌండేషన్ చైర్మన్ జి శ్రీనివాసరావు ,ఎన్ అర్ ఐ హాస్పిటల్ సి ఈ ఓ శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ హరి కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియచేసారు. తరువాత పాస్టర్ జాన్ విక్టర్ సందేశాన్నిస్తూ ప్రజలంతా ప్రేమ, క్షమా గుణం కలిగి ఉండి వాటిని ఇతరులకు చూపించాలని అన్నారు. ఇతరులను ప్రేమించకుండా మంచి సమాజాన్ని ప్రేమించలేమని క్రీస్తు ప్రభువు అవధులు లేని ప్రేమ ద్వారానే ప్రపంచాన్ని గెలిచారన్నారు. డెలిగేట్జె జెసి రాజు మాట్లాడుతూ ప్రపంచ శాంతికి దోహదం చేసేది మానవుల పట్ల ప్రేమ కలిగి ఉండటమే నని అన్నారు. దివి నుండి భూమిమీద ఉద్భవించిన ప్రేమా స్వరూపుడే క్రీస్తు ప్రభువని అన్నారు. బాలికలు వేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హాజరైన వారందరికీ జెసి రాజు దంపతులు బహుమతులు పంపిణీ చేశారు. అధితులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పెంకి రాజు, డేవిడ్ జె.విక్టర్, పివిఏ మెర్సీ బాయ్, శేఖర్ జోసెఫ్, చంద్ర కిషోర్, రామ కృష్ణ, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఉపాధి-ఆరోగ్యంపై సర్వే



**బాడంగి, డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని పూడి వలస గ్రామంలో బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గురువారం ఉపాధి, ఆరోగ్యం అంశాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల జీవనోపాధి పరిస్థితులు, ఆరోగ్య సమస్యలపై వివరాలు సేకరించారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బాడంగి గ్రంథాలయ అధికారి దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు రవిబాబు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు నైతికత, మానవతా విలువలు, సామాజిక సేవ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమాజాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కోట్ల ఆర్థిక చేయూత



**పూసపాటిరేగ, డిసెంబరు 25, మేజర్ న్యూస్ :** సొంత జన్మించి వేరే ప్రాంతంలో బతుకుతెరువు కోసం వెళ్ళిన వారి కుటుంబాలను కూడా కోట్ల రఘు తన సొంత మనుషులుగానే భావించి వారిని ఆదరిస్తూనే ఉన్నారు. శుభ కార్యాలతో పాటు ఆపద సమయంలో మానవీయ కోణంలో ఆలోచించి తానున్నానంటూ ఆ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వస్తున్నారు. మాతృభూమి అయిన కొవ్వాడ గ్రామంలో జన్మించి కొన్నేళ్ల కిందట భోగాపురం మండలం ముంజేరు గ్రామంలో స్థిరపడిన రామారావు అనారోగ్యంతో బుధవారం మ ృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచు కోట్ల రఘు మరణ వార్త తెలిసిన వెంటనే ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఆ నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాలు, కార్యం నిమిత్తం అక్షరాల రూ.20 వేలు ఆర్థిక సాయం చేసి కోట్ల రఘు తన దాత ృత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే పలు ఆధ్యాత్మిక, ఆపద కాల సమయంలో ఎంతోమందికి లక్షలాది రూపాయలను వెచ్చించి ఆర్థిక చేయూత అందించిన కోట్ల రఘు తాజాగా మాతృభూమిలో జన్మించి ఇతర ప్రాంతాల్లో కాయకష్టం చేసుకున్న కుటుంబాలు ఆపద సమయంలో ఉన్న వారికి కూడా రఘు ఆర్థిక భరోసా కల్పిస్తుండడంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# కాలుష్య నియంత్రణ అనుమతులు ఉన్నాయా...!

**– పారిశ్రమ మరియు కాలుష్యం అనుమతులు లేవని అధికారులకు ఫిర్యాదు – కార్మికుల భద్రతపై నిర్లక్ష్యం – తూతూ మంత్రంగా తనిఖీలు ప్రక్రియ అంటూ గ్రామస్తులు ఆరోపణ – కాలుష్యంతో పంట పొలాలు మరియు ప్రజల ఆరోగ్యాలు నాశనం – అనుమతులు రాకుండా పారిశ్రమను ప్రారంభించారంటూ గ్రామస్తుల ఆరోపణ – భద్రత నియమాలపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు విన్నపం**



**టెక్కలి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని రావివలస పంచాయతీ రావివలస గ్రామంలో ఉన్న పారిశ్రమలో కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సంస్థలు పనులు చేస్తూ స్థానిక గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తున్నారు. అయితే ఈ మధ్య కొన్ని పరిశ్రమ యాజమాన్యాలు కొన్ని సంవత్సరాలు లీజు అనే పేరుతో గ్రామస్తుల షరతులతో పారిశ్రమలను ప్రారంభిస్తున్నారు. కానీ అక్కడ పరిస్థితులు వలన ఆరు నెలలు లేదా సంవత్సరానికి మూసి తిరిగి వెళ్ళిపోతున్నారంట... ఈ మధ్య కాలంలో ఓస్వాల్ మినరల్స్ లిమిటెడ్ సంస్థకు సంబంధించి ఫెర్రో అలాయిస్ పేరుతో ఒక పారిశ్రమ ఇటీవల ప్రారంభమైంది. అయితే రాత్రి సమయాలలో ఆ పారిశ్రమ నుండి వివిధ రంగులతో కూడిన కాలుష్యం పొగ విపరీతంగా వెదజల్లడంతో స్థానిక యువత గమనించి అసలు ఈ పారిశ్రమకు పనులు చేసుకునే అనుమతులు ఉన్నాయా... కాలుష్యం పై అనుమతులు ఉన్నాయా... అనే సందేహంలో గుసగుసల పడ్డాయి. రోజు రోజుకి పెరుగుతున్న కాలుష్యం వాతావరణాన్ని చూసి యువత దీనిపై ఆంధ్రప్రదేశ్ కాలుష్య కంట్రోల్ బోర్డ్ కి ఫిర్యాదు చేశారు. ఇటీవల బుధవారం జిల్లా నుండి కాలుష్య నియంత్రణ అధికారులు ఆ పారిశ్రమను పరిశీలించారు. అప్పుడు పారిశ్రమపై గోప్యంగా ఉన్న నిజాలు యువత ముందుకు వెలుగులోకి వచ్చాయి. కాలుష్య నియంత్రణ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్నారే తప్ప... అనుమతులు ఇంకా రాలేదని స్పష్టంగా అధికారులు తెలిపినట్లు స్థానిక గ్రామస్తుడు అనపాన జనార్ధన రెడ్డి ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలిపారు. పారిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస భద్రత గాని రక్షణ గాని లేకుండా పనులు చేయిస్తున్నారని, తక్కువ వేతనంతో కార్మిక ప్రాణాలను లెక్కచేయకుండా పారిశ్రమ ప్రతినిధులు పనులు చేయించుకుంటున్నారని, కనీసం మాస్కులు, చేతి గ్లౌజులు, షూ లాంటి రక్షణ లేకుండా కార్మికుల ప్రాణాలత చెలగాటాలు ఆడుతున్నారని వాపోతున్నారు. ఈ పారిశ్రమపై ఎలాంటి అనుమతులు లేకుండా పనులు నడుపుతున్న ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆ పారిశ్రమ చుట్టుపక్కల ఒక చిన్నారులు చదువుకునే పాఠశాల మరియు విద్యుత్ శాఖ కేంద్రం దగ్గరలోనే ఉన్నాయని, విద్యుత్తు ప్రమాదం ఏ నిమిషములోనైనా సంభవించవచ్చని అందుకు అనుగుణంగా పారిశ్రమలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగిన ఎంతో ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం వాటిల్లే అవకాశాలు ఉంటాయని కాలుష్య అధికారులకు గ్రామస్తులు తెలిపారు. అయితే పారిశ్రమలో ఫైర్ సేఫ్టీ లేదని, ఫైర్ సేఫ్టీ కోసం ఎన్ ఓ సి అయినా తీసుకున్నారా అని గ్రామస్తులు అధికారులకు ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు అధికారులు గానీ, పారిశ్రమ యాజమాన్యం గాని స్పష్టమైన సమాధానం ఇవ్వలేదని, నెమ్మదిగా అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు. దీంతో భద్రత చర్యలపై గ్రామస్తులకు కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలుపుతున్నారు. ఏది ఏమైనా కార్మికుల భద్రత, గ్రామస్తుల భద్రత కోసం ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాత మరల పారిశ్రమను ప్రారంభించాలని, గ్రామస్తులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పారిశ్రమపై పూర్తి అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

**– పారిశ్రమ కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు పర్యావరణం నాశనం**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామం రావివలస గ్రామమని ఎప్పుడు పచ్చని పంట పొలాలతో స్వఛమైన గాలిలో నివసిస్తున్న గ్రామ ప్రజలకు ఇలాంటి ప్రమాదమైన పరశ్రమ కాలుష్యముతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అంటున్నారు. రాత్రి సమయంలో అధిక కాలుష్యం పొగలు గ్రామ చుట్టుపక్కలంతా వెదజల్లుతూ పంట పొలాలు, నీరు, ప్రాణవాయువు అంతా నాశనం అవుతున్నాయని వాపోతున్నారు. పారిశ్రమలో జరిపిన వ్యర్థాలను భూగర్భలో పాతి పెడుతున్నారని, దీనివలన సుమారు కొన్ని కిలోమీటర్ల వరకు నీరు కాలుష్యంగా మారుతుందని అంటున్నారు. ఈ ప్రమాదకరమైన పారిశ్రమ ద్వారా చుట్టుపక్కల పంట పొలాలు, నీరు, గాలి మరియు ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువ శాతం కనిపిస్తున్నాయి కాబట్టి గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, కార్మికుల భద్రతను ద ృష్టిలో పెట్టుకుని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ఈ నెల 26న మీ చేతికి.. మీ భూమి కార్యక్రమం

**– అర్హులైన రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలి – రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు – 22-ఏ భూములపై మెగా గ్రీవెన్స్ సెల్ కు ఏర్పాటు పూర్తి**



కోటబొమ్మాళి, డిసెంబరు 25, మేజర్ న్యూస్: గత పాలకుల తప్పిదాల వల్ల అర్హత ఉన్నప్పటికీ 22-ఏ జాబితాలోకి వెళ్లిన భూముల విషయంలో బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ నెల 26 (శుక్రవారం) ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి 22-ఏ భూస్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ అధికారులందరూ అందుబాటులో ఉంటారని ,నిషేధిత భూముల అంశంపై రైతులు, భూ యజమానులు తమ విజ్ఞాపనలను సమర్పించుకోవచ్చని సూచంచారు. వాటిని రెవెన్యూ అధికారులు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని మంత్రి తెలిపారు. 22-ఏ జాబితాలోని భూముల అంశాన్ని ఇప్పటికే క్యాబినెట్‌లో చర్చించామని, అందుకు అనుగుణంగానే ఈ భూస్వేచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భూముల రీ-సర్వే పేరుతో భూ రికార్డులను అస్తవ్యస్తం చేసిందని మంత్రి విమర్శించారు. భూ యజమానులను ఇబ్బంది పెట్టి, వారి భూములను లాక్కోవడానికి అక్రమంగా 22-ఏ కిందకు మార్చారని ఆరోపించారు. ఆ అవ్యవస్థను సరిచేసి, ప్రజల అభ్యంతరాలను స్వీకరించి, భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని వివరించారు. అర్హత ఉండి గత పాలకుల తప్పిదాల కారణంగా 22-ఏ, 22-1ఏ, 22-1బీ, 22-1సీ, 22-1డీ జాబితాల్లో చేరిన భూముల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, అన్ని స్థాయిల రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే అధికారులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారని వెల్లడించారు. "ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకుని తమ భూముల సమస్యలకు పరిష్కారం పొందాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.




## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం..

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పెద్దపేట చర్చిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి , నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, సేవా భావాలకు ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి శాంతి, సౌభ్రాతృత్వం మార్గాన్ని చూపుతాయని, ఏసుక్రీస్తు బోధనలు ప్రజలందరికి అనుసరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని మతాలు సమానమే అనే భావనతో ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల మధ్య సహృదయం వాతావరణం పెంపొందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి



**ఆమదాలవలస, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సంక్షేమ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్యమంత్రిని కోరారు. వైద్య నిమిత్తం పలు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని సీఎంకు విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమస్యలను సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట యారగాశీ టిడిపి కన్వీనర్ తిరుమల పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం కావాలి

## మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో క్రిస్మస్ సోదరుల అందరిలో ఏసుక్రీస్తు వెలుగులు నింపాలని, వారి బోధనలో అందరికీ ఆదర్శం కావాలని కోరుకున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పెందుర్తి లోని పెంతుకోస్తు చర్చిలో ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో నగర మేయర్ మాట్లాడుతూ మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం అనేవి బైబుల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని, ఈ క్రిస్మస్ పండుగ అందరిలోను వెలుగులు నింపాలని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులే అధికంగా ఉన్నారని, పేదలకు సాయం చేయడంతో పాటు నగర అభివృద్ధికి కలిసిమెలసి స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. క్రిస్మస్ ఫెస్టివల్ అనేది అందరికీ సాయపడడమేనని అని ఆయన అభివర్ణించారు. ప్రపంచ దేశాల్లోనే శత్రువుల్ని కూడా ప్రేమించండి అని యేసు ప్రభువు చెప్పిన వాఖ్యల్ని గుర్తు చేశారు. ఈ వేడుకలకు చర్చిలోని ఫాదర్ కేక్ కట్ చేయించి మేయర్ తో పాటు అందరికీ పంచి పెట్టారు.



ఏసుక్రీస్తు వారి స్తోత్రములు, సూక్తులను చదివి వినిపించారు. పెంతుకోస్తు చర్చ్ ఫాదర్ ప్రసాద్ ఏసుక్రీస్తు బోధనలు, సువార్తలను అందరికీ బోధించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెంతుకోస్ట్ చర్చ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రైల్ టికెట్ ధరలు పెంపు



**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** విశాఖ భారతీయ రైల్వే డిసెంబర్ 26, 2025 నుండి టికెట్ ధరలను పెంచుతోంది. ఇది రైల్వే ఆదాయాన్ని పెంచడానికి పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను సమతుల్యం చేయడానికి ఉద్దేశించబడింది. సబర్బన్ సేవలు మరియు మంత్లీ సీజన్ టికెట్ ఏం ఎస్ టీ హోల్డర్లకు ధరలు పెంచబడవని రైల్వే అది కారు లు ప్రకటించారు. 215 కి.మీ. వరకు ప్రయాణాలకు ధరలు మారవుని, 215 కి.మీ. మించిన ప్రయాణాలకు, ధరలు కి.మీ.కు 1 పైసా పెరుగుతాయని,మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు, 215 కి.మీ. మించిన ప్రయాణాలకు కి.మీ.కు 2 పైసాలు పెరుగుతాయిని ఈ పెంపు రైల్వే ఆదాయాన్ని రూ600 కోట్ల మేర పెంచుతుందిని ప్రకటించారు.

# ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు



**పద్మనాభం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం లో అనంతవరం పంచాయతీ కేంద్రంగా మండల భారతీయ జనతా పార్టీ( బిజెపి) అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల బిజెపి కమిటీ నాయకులు, కార్యకర్తలు భారత దేశ మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, కవి, బహుభాషా కోవిదులు స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవాలను ఈనెల 25 న ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి వాజ్పేయి ప్రధానమంత్రిగా భారతదేశాన్ని పరిపాలించి స్వర? చతురుజే పేరుతో దేశంలో నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ జాతీయ రహదారులను అభివ ృద్ధి చేసి జాతికి అంకితం చేశారు. అలాగే దేశంలో రైతాంగం అభివ ృద్ధి చెందాలంటే నదులు అనుసంధాన కర్తగా, గ్రామీణ సడక్ యోజన రూపకర్తగా అలాగే పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి దేశభక్తిని, అభివ ృద్ధిని చాటి చెప్పి దేశానికి రక్షణగా నిలిచిన నేత మన అటల్ బీహార్ వాజ్పేయి అని అధ్యక్షురాలు నాగమణి అన్నారు. అనుసంధానం రైతాంగం అభివ ృద్ధి,సంక్షేమం పై మాట్లాడి అందరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమానికి ముందుగా స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ కమిటీ నాయకులు అధ్యక్షురాలు తమటపు నాగమణి, మండల ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు సిరిపురపు వెంకటరావు, కలగర్ల పేర్రాజు, ట్రెజరర్ చప్ప నాగేశ్వరరావు, క్రియాశీల సభ్యుడు చప్ప క ృష?, కొవ్వాడ బూత్ కమిటీ అధ్యక్షురాలు పొన్నకాయల లక్ష్మీ కొండ, కార్యదర్శి బోని సింహాచలం( సైకిల్ షాప్ బుజ్జి ), కూటమి పార్టీ టిడిపి నాయకుడు, పెంట పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ అనుమాలు శెట్టి తాతాజీ, ఎత్తున వ ృద్ధులు, మహిళలు, అనంతవరం గ్రామ స్థానిక హాస్టల్ విద్యార్థులు, స్థానిక అంగనవాడి పాఠశాల బాల,బాలికలు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శతజంచి ఉత్సవాన్ని పురస్కరించుకుని పద్మనాభం బిజెపి మండల కమిటీ నాయకులు అనంతవరం గ్రామ హాస్టల్ విద్యార్థులకు, అంగన్వాడి బాల, బాలికలకు విద్య ఉపకరణాలైన కలర్ పెన్సిల్లు, రబ్బర్లు, అలాగే చాక్లెట్లు, బిస్కెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా వ ృద్ధులు, మహిళలకు మహిళలకు ఉచితంగా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పద్మనాభం బిజెపి మండల కమిటీ తరఫున అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు పద్మనాభం లో పిజిఆర్ఎస్ నిర్వహించనున్న గంటా



**పద్మనాభం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ఉన్నటువంటి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) అర్జీలు స్వీకరించనున్నట్లు పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యలు ఉన్నటువంటి అన్ని పంచాయతీల ప్రజలు గంటా శ్రీనివాసరావు కు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని పద్మనాభం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**ఆనందపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆనందపురం రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.క్రిస్మస్ అంటే క్రీస్తు జనన పండుగ, దీనిని ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారుబీ ఈ పండుగ ప్రేమ, శాంతి, దానధర్మాలకు ప్రతీక, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, ఇళ్లను అలంకరించుకోవడం, క్రిస్మస్ చెట్లు, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, శాంతా క్లాజ్ వంటి సంప్రదాయాలతో ఈ పండుగను జరుపుకుంటారు. రెండు వేల సంవత్సరాల క్రితం బెత్లెహేములో ఏసుక్రీస్తు జన్మించాడని బైబిల్ చెబుతుంది, దీనిని పురస్కరించుకుని ఈ పండుగ జరుపుకుంటారు.ఏసుక్రీస్తు దేవుని కుమారుడని, మానవజాతి రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారు. ఆయన జననం దేవుని ప్రేమకు నిదర్శనంగా భావిస్తారు. క్రిస్మస్ అనేది కేవలం క్రైస్తవుల పండుగే కాకుండా, ప్రాచీన యూరోపియన్ సంప్రదాయాల నుండి కూడా కొన్ని అంశాలు కలగలిసి ఉన్నాయి.క్రీస్తుశకం 336లో రోమ్‌లో కాన్‌స్టాంటైన్ చక్రవర్తి కాలంలో డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతను పంచుకోవడానికి ఒక గొప్ప అవకాశం వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల డీన్ ఉమామహేష్,ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థుల శాంతా క్లాజ్ ,మరియమ్మ , దేవదూతల వేషధారణలు మరియు జీసస్ వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# శ్రీ విశ్వ విద్యార్థులకు ఘన సన్మానం






**విశాఖపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి శారీరక ఆరోగ్యంగా పాటు మానసిక ఆరోగ్యంగా ఉండాలని ఒత్తిడి లేని విద్య అభిశించాలని నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత భాగ్చి అన్నారు గురువారం సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో శ్రీ విశ్వ విద్యాసంస్థలు 2025 సంవత్సరంలో ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఇటి విభాగాలలో తమ సంస్థలు తరఫున ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు వత్తిడి లేని విద్యను అభ్యసిస్తూ మానసిక దృఢంగా ఉన్నప్పుడే తమ లక్ష్యాలు సాధిస్తారని తెలిపారు. శ్రీ విశ్వ విద్యాసంస్థల అధినేత కర్రీ ధర్మరాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు 2025 వ సంవత్సరంలో 160 పైగా ఐఐటి ఎన్ఐటి లోను 130 పైగా మెడిసిన్ సీట్లు సాధించారని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించడం తమ విధి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ పివి సుధాకర్, డాక్టర్ పి ఉష పద్మశ్రీ, డాక్టర్ ఎం వి ఎస్ ఎస్ బాపారావు మరియు కే స్వామి విద్యార్థుల ఘనతకు కారణమైన అధినేత ధర్మరాజును, డైరెక్టర్లను, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

# రాష్ట్రస్థాయి గోల్ సాఫ్ట్‌బాల్‌లో వెల్లంకి విద్యార్థులు ప్రతిభ

**అనందపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా గోల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (సబ్ జూనియర్స్ – బాలురు, బాలికలు) పోటీల్లో విశాఖపట్నం జిల్లా ద్వితీయ స్థానం సాధించింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలు గుంతకల్‌లోని మాంటిసోరి పాఠశాల మైదానంలో నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో అనంద పురం మండలం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు తాతపూడి పూజిత, పడాల ధనలక్ష్మి, గోలగాని శిరీష, మాదాబత్తుల లోహిత, గండ్రెడ్డి లాస్య ప్రియ, వానపల్లి హర్షిత, మాదాబత్తుల గీతాంజలి తదితరులు నైపుణ్యమైన ఆటను ప్రదర్శించి విశాఖపట్నం జిల్లాను ద్వితీయ స్థానంలో నిలిపారు. విద్యార్థినుల ఈ విజయంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి తోనంగి సరిత శిక్షణ కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా పాఠశాల



ప్రధానోపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న త్రినాధరాజు



**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బి.త్రినాధరాజుకు ఉత్తమ వినియోగదారుల సంఘం అధ్యక్షుడుగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేసినట్లు త్రినాధరాజు గురువారం తెలిపారు. అనకాపల్లి మున్సిపల్ పాఠశాలలో జరిగిన వినియోగదారుల సమావేశంలో ఈ ప్రశంసాపత్రం బుధవారం అందజేశారన్నారు. వినియోగ దారులు పరమైన సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ పరమైన వివిధ సేవా కార్యక్రమాల్లో అందించిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా త్రినాధరాజు మాట్లాడుతూ వినియోగ దారులు సేవలకు వలంటీర్లు వ్యవస్థ ద్వారా మరింత చైతన్య పర్చడానికి, బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా చోడవరం లోక అదాలత్ కమిటీ సభ్యులుగా త్రినాధరాజును నియమించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఎన్పీఆర్ కెమెరాలతో వాహనదారులు

# తస్మాత్ జాగ్రత్త

**- వాహనదారుల భాధ్యతాయుత ప్రవర్తన కోసం**

**"రియలైజేషన్" - ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనదారులకు అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమం**



అనకాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి వారి ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం గురువారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏఎన్పీఆర్ (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిజేషన్) కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 36 మంది వాహనదారులను గుర్తించామన్నారు. హెల్మెట్ లేకపోవడం, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించామని, గుర్తించిన వాహనదారులను పిలిపించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం గురించి వివరించామని,. కేవలం జరిమానాలు విధించడమే పోలీసుల ఉద్దేశ్యం కాదని, వాహనదారులలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడమే ఈ "రియలైజేషన్" కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఇకపై ప్రతి వాహనదారుడి కదలికలు కెమెరా నిఘాలో ఉంటాయని, నిబంధనలు అతిక్రమిస్తే స్వయంచాలకంగా చలానాలు జనరేట్ అవుతాయని హెచ్చరించారు. ??ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలి. మీ ప్రయాణం సురక్షితంగా ఉండాలన్నదే జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క ఆకాంక్ష. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించి, అతి వేగాన్ని నియంత్రించుకోవాలి" అని కోరారు. ?ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- భారీ నగదు, బంగారం, సర్టిఫికెట్లు అగ్నికి ఆహుతి**

**- లబోదిబోమంటున్నా బాధిత కుటుంబం**

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై సత్యనారాయణ**





**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లి గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనకు సంబంధించి షేక్ ఈశ్వరమ్మ కుటంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం ఇంటి నుంచి కుటుంబ సభ్యులమంతా చోడవరం షాపింగ్ కి బయలుదేరి వెళ్ళామని, మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి మంటలు వస్తున్నాయని గ్రామంలోని కొంతమంది ఫోన్ చేసి తెలపడంతో వెంటనే గ్రామానికి చేరుకున్నామన్నారు. ఈ లోగానే ఇల్లు పూర్తిగా మంటలతో చెలరేగుతుందని వెంటనే చోడవరం అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో వారు వచ్చి మంటలు అదుపు చేసేసరికి, సర్వం కాలి బూడిదైందన్నారు. ఇటీవలే డీఎస్సీ లో ఉద్యోగ అర్హత సాధించిన షేక్ అప్పసాహెబ్ మాట్లాడుతూ రూ 5 లక్షల రూపాయలు, 8 తులాల బంగారంతో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు, పాస్ పోర్ట్, కట్టుకున్న బట్టలు తప్ప సర్వం కాలి బూడిదయ్యాయని కుటుంబ సభ్యులంతా కన్నీరుమున్నీరై విలపించారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన ఎలా జరిగిందన్న విషయాలపై ఆరా తీశారు. సర్వం కోల్పోయిన మా కుటుంబాన్ని ఆదుకోవాలి అంటూ ఆ కుటుంబ సభ్యులు బోరుని విలపించారు.

# సీపీఎం యం అప్పలరాజు పై పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తి వేయాలి

## : సీపీఎం




**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం అప్పలరాజు పై ప్రభుత్వం పోలీసులు పెట్టిన తప్పుడు కేసులు ఆంధ్రప్రదేశ్ ప్రమాదకర నివారణ సెక్షన్ 3 (1) కింద బూట్లె గ్గర్స్ డకాయిట్స్,డ్రగ్ నేరస్థులు, గూండాల కార్య కలాపాలు,అ నైతిక ట్రాఫిక్ నేరస్థులు మరియు ల్యాండ్ గ్రాబర్స్ చట్టం,1986 నేరం క్రింద కేసులు పెట్టి ఆరెస్టు చేసి జైల్ కు పంపించ డాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిపిఎం అచ్చుతాపురం మండల కమిటీ అద్వర్యం లో అచ్చుతాపురం జంక్షన్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేట లో బల్క్ డ్రంగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఉద్య మానికి మద్దతు ఇచ్చినందుకు తేది: 06.08.2025 నుండి తేది: 12.10.2025 ల మద్య మూడు నెలల కాలములో ఏడు పర్యాయములు అప్పలరాజు అరెస్టు అయ్యారని నేపంతో హత్య యత్నం,అక్రమ సమూహం, అక్రమ ప్రవేశం వంటి కేసులలో పునరావ ృతంగా పాల్గొంటూ ప్రజలలో భయం మరియు కలవరాన్ని స ృష్టిస్తు న్నాడని మరియు సదరు వ్యక్తిని ఆంధ్ర ప్రదేశ్ అక్రమ మద్యం రవాణాదారులు, బంది పోట్లు,మాదక ద్రవ్య నేర స్తులు,గుండాగిరి వ్యభిచార నేరస్తులు మరియు భూ కబ్జాదారుల ప్రమాద కర కార్య కలాపములు నిరోధించు చట్టం 1986 సెక్షన్ 3 (1) 2(జి) ప్రకారము గుండాగా గుర్తించడ మైనదని,సదరు వ్యక్తి పై ఈ కింద పేరుకున్న కేసులు నక్కపల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు అయివున్నవని పోలీసులు కేసులు పెట్టారని తెలిపారు ఈ కేసులు అన్ని సిపిఎం నాయుడు పై పెట్టడం అంటే ప్రజా స్వామ్యన్ని అపహాస్యం చేసి రాజ్యం గాన్ని హేలన చేయడ మేనని పేర్కొన్నారు,రాజయ్యపేట లో బల్క్ డ్రంగ్ పార్క్ పరి శ్రమకు వ్యతి రేకంగా ఐదు నెలలు నుండి మత్స్య కారులు అందోన చేస్తున్నారని దీనికి మద్దతు ఇచ్చ నందుకు అప్పలరాజు పై ఇంతటి ఘాతాకానికి ప్రభుత్వ పోలీసులు పూనుకు న్నారని అగ్రహం వ్యక్తం చేశారు,అదికారం లోకి రాక ముందు బల్క్ డ్రగ్ పరి శ్రమకు వ్యతిరేకంగా మాట్లాడిన కూటమి నాయకులు అధి కారాన్ని చేయ జిక్కుంచు కుని మత్స్య కారులకు తీవ్ర మైన ద్రోహం చేస్తున్నారని తెలిపారు ఇటువంటి తప్పుడు కేసులు పెట్టి మత్స్యకారులు ఉద్యమాన్ని సిపిఎం నాయకులను బెదిరింపులకు పూనుకుంటె దీనికి కూటమి ప్రభుత్వ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చ రించారు ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని సిపిఎం నాయకులు పై కేసులు పెట్టడం కాదని నిజానికి పోలీసులు అప్పలరాజు పై పెట్టిన కేసులన్ని పచ్చి బూటకపు కేసులని పోలీసులు అర్థం చేసుకోవాలి తెలిపారు అదికారులు ప్రభుత్వం వ్యహరిస్తున్న తీరు పోలీసు అదికారులు పై పూర్తిగా ప్రజలకు నమ్మకం పోతుందని తెలిపారు వెంటనే అప్పలరాజు పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తి వేయాలని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండ్రపు సోమ నాయుడు, రమణ, సి హెచ్ శివాజీ, రాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు వరికుప్పలు దగ్ధం : రైతులకు భారీ నష్టం



**దేవరాపల్లి /చీడికాడ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** చీడికాడ మండలంలోని కొన్నెంపూడిలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు వరికుప్పల దగ్ధం కాగా సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన చలుము పెంటయ్య, చల్మో దేవుడులకు చెందిన వరి కళ్ళంలో కుప్పలుగా వేశారు. పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాగా నిప్పులు చెలరేగి వరికుప్పలు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న మాడుగుల అగ్నిమాపక కేంద్రం నుండి సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న టిడిపి నేత వంటాకు కుమార్ నాయుడు సంఘటన స్థలానికి చేరి బాధితులను పరామర్శించి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చేతికి అందించిన పంట కళ్ళముందే అగ్నిక ఆహుతి కావడంతో బాధిత రైతులు లబో దిబో మంటున్నారు.




## దయాగుణాన్ని ఇతరులకు పంచడమే క్రీస్తు సందేశం

– కిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ కోట సుమన్ – క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ సభ్యులు సుమన్



గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్:దయా గుణమును ఇతరు లకు పంచడమే ఏసుక్రీస్తు సందేశ మని అరుకు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) పేర్కొన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని చర్చిలో గురువారం ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించు కుని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందరరేగా క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ ఎదుటి వారికి సహాయం చేయడం అంటే కేవలం ధన సహాయం మాత్రమే కాదని ఆపదలో ఉన్న వారికి దారి చూపడం కనీసం తాగడానికి నీళ్లు ఇవ్వడం వంటి చిన్న చిన్న పనులు కూడా గొప్ప మానవత్వాన్ని చాటు తాయని వివరించారు.ఇతరులను క్షమించడమే కాకుండా మన తప్పుల నుండి పాఠాలు నేర్చుకుంటూ మన ల్ని మనం క్షమించుకుని సంతోషంగా జీవించాలని సందేశాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో చర్చి ఫాదర్ లు పి ప్రసాద్, కరుణాకర్, నారాయణరావు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

– ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు – క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ





**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** క్రీస్తు జన్మదినంను పురస్కరించుకుని మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం అర్ధరాత్రి నుంచి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. క్రిస్మస్ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలను ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు క్రిస్మస్ ట్రీలతో అందంగా అలంకరించారు. పలు ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించేలా బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల పరిధిలోని రావుపల్లి, గరుగుబిల్లి, కొత్తపల్లి, పెదగుడబ, తులసిరామినాయుడు వలస, గొట్టివలస, బురదవెంక టాపురం, శివ్వాం, నాగూరు, రావివలస, ఖడ్గవలస తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్రిస్మస్ సందరరేగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలను చేశారు.

## ఘనంగా ఘంటసాల పాటల పోటీలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ కోటదుర్గ ఆలయ కళాప్రాంగణములో అలయాధికారి ప్రోత్సాహంతో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 104వ జయంతి సందర్భంగా పాటల పోటీలు ఘనంగా నిర్వహించారు. అలయప్రధానార్చకులు లక్ష్మీ ప్రసాద్ శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. శ్రీ కోటదుర్గ కళాకారుల సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. విశ్రాంత వసతిగృహ అధికారి కొబగాన సూరన్నాయుడు సంపూర్ణ బాధ్యత వహించారు.రాష్ట్రం నలుమూలల నుండి పోటీదారులు పాల్గొని తమగానమాధుర్యాన్ని వినిపించారు. న్యాయనిర్ణేతలుగా పార్వతీపురం రమణమూర్తి కెఎస్ఎన్ మూర్తి శాంతమూర్తిలు వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి బి.సోనాలిక నరసన్నపేట ద్వితీయ బహుమతి సూర్య ప్రకాశరావు ఆముదాలవలస తృతీయ బహుమతి గొల్లపల్లి సుబ్రహ్మణ్యం శ్రీకాకుళం సాధించారు.ఈ కార్యక్రమంలో కనపాక చౌదరి నాయుడు, ఖండాపు గోవింద రావు, సూర్యం ఉపాధ్యాయులు అనంత్ రఘు రామ్, వావిలిపల్లి గోవింద రావు మొదలగు వారందరు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జ్ మానవేంద్రనాథ్ రాయ్

– ప్రత్యేక పూజలు నిర్వహించిన హైకోర్టు జడ్జ్ మానవేంద్రనాథ్ రాయ్

– హైకోర్టు జడ్జ్ మానవేంద్రనాథ్ రాయ్‌కు ఘన సన్మానం



**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జ్ జస్టిస్ చీకటి మాన వేంద్రనాథ్ రాయ్ గురువారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జ్ జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ కు దేవస్థానం అధికారులు పూర్ణ కలశంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జ్ జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు ఆశీర్వచనములు అందజేయడంతో పాటు తీర్థ ప్రసాద ములను అందజేశారు.

శ్రీవెంకటేశ్వర స్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలచార్యులు ప్రసాదంను అంద జేయడంతో పాటు శ్రీవెంకటేశ్వర స్వామి ఫోటోను బహుకరించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విజయ నగరం ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ ఎం బబిత, పార్వతీపురం అడిషనల్ జిల్లా జడ్జ్ ఎస్ దామోదరం ,తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు కోదం డరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, టిటిడి ఎస్‌టి సభ్యులు బడే నాగభూషణ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుగూడ వద్ద వాహనాలు తనిఖీ



**సీతంపేట డిసెంబర్ 25మేజర్ న్యూస్ :** మెట్టుగూడ జంక్షన్ వద్ద గురువారం స్థానిక ఎస్ ఐ వై అమ్మన్న రావు. ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, ముగ్గురితో వాహనం నడపరాదని, మితిమీరిన వేగం పనికిరాదని వాహన చోదకులకు ఎస్ఐ అమ్మన్నారావు హితవు పలికారు , వాహనానికి సి.బుక్, డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ స్పష్టం చేశారు.

## సోమగండిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**సీతంపేట డిసెంబర్ 25మేజర్ న్యూస్ :** సోమగండి చర్చిలో గురువారం క్రిస్టియన్ సోదరీ, సోదరులు కృష్ణమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్ నేతృత్వంలో బలిపూజ జరిగింది. అనంతరం సోదరీ, సోదరులు ఆటపాటలతో అలరించారు. కృష్ణమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీతంపేట, ఏజెన్సీలో పలు చర్చిలో, ఏసుక్రీస్తు నామగానాలుతో అలరించారు. క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందరరేగా క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు ఆచరించి, వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసు క్రీస్తు బోధనలు ప్రేమ, సేవా భావం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ, సమాజ అభివృద్ధికి అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే అభిలషించారు. ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్లకు క్రిస్మస్ కానుక అందించింది. ఈ మేరకు రూ.50.50 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో 8,418 మంది పాస్టర్లకు లబ్ధి చేకూరనుంది. దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ.60,000 అందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్లుకు క్రిస్మస్ కనుక అందినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి పోస్టర్స్ ప్రత్యక్ష ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట సంతోష్, జాడ శ్రీధర్, కాశీం నాయుడు, పాస్టర్స్, క్రీస్తు సోదర సోదరీమణులు, మరియు వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రావివలసలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై లోకేష్ కుమార్



మెరకముడిదాం, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ : మెరకముడిదాం మండలం ఎం. రావివలసలో ప్రీమియం లీగ్ ఆర్‌పిఎల్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించారు. మెరకముడిదాం గ్రౌండ్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె లోకేష్ కుమార్ పాల్గొని మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుదరాయవలస ఎస్.ఐ. జె.లోకేష్ కుమార్‌కు, ఎం.రావివలస క్రికెట్ టీమ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. పని ఒత్తిడి ఉన్నా, ఎస్సై లోకేష్ కుమార్ హాజరవ్వడంపై క్రికెట్ టీమ్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. మైదానంలో టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి, క్రీడాకారులందరినీ ఎస్సై ఉత్సాహ పరిచారు. యువత క్రీడల్లో రాణించాలని ఆయన అందించిన సందేశం తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని యువత పేర్కొన్నారు..బిజీ షెడ్యూల్‌లో కూడా తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు నిర్వాహకులు మరియు ఎం.రావివలస యూత్ సభ్యులు ఎస్సై లోకేష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్గీయ బైరెడ్డి సేవలు చిరస్మరణీయం



నెల్లిమర్ల, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు అన్నారు. స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బైరెడ్డి కళ్యాణమండపం ఆవరణలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులు, కుటుంబీకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగేశ్వరరావు, లీలావతి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు తదితరులు బైరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడారు. స్వర్గీయ బైరెడ్డి సూర్యనారాయణ నైతిక విలువలు, రాజనీతితో రాజకీయం చేసి విలక్షణమైన వ్యక్తిగా గుర్తింపు సాధించారని అన్నారు. నెల్లిమర్ల గ్రామపంచాయతీ అభివ ృద్ధికి, తెలుగుదేశం పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, రాజారావు, అప్పలనాయుడులతోపాటు బైరెడ్డి కుమారుడు నాగేశ్వరరావు, లీలావతి, పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), వానపల్లి వీరభద్రరావు, మజ్జి ఆదినారాయణ, ముడిమంచి లక్ష్మణరావు, గురాన అసిరి నాయుడు, గురాన చక్రధర్, నడిపేన నారాయణ రావు, బైరెడ్డి సతీష్, బొద్దూరు రామచంద్రరావు, బోలే కృష్ణమూర్తి, చందక చిరంజీవి, బైరెడ్డి రమణ పాల్గొన్నారు.

# బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడును పరామర్శించిన ఎంపీ కలిశెట్టి



బాడంగి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : ఇటీవల మాతృవియోగం పొందిన బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడును గురువారం వారి నివాసం ముగడ గ్రామం కు విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మునాయుడు మాతృమూర్తి శ్రీమతి సత్యవతమ్మ చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మునాయుడు, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటకు పలువురు ప్రముఖుల నివాళులు



రామభద్రపురం, డిసెంబరు 25 (మేజర్ న్యూస్) : మండలంలోని బూసాయ వలస గ్రామానికి చెందిన సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంటా తిరుపతి రావు భౌతిక కాయాన్ని గురువారం సందర్శించి ప్రముఖులు నివాళులు అర్పించారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి బంధువులను ఓదార్చారు. అలాగే బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, మాజీ ఎంపి కిశోర్ చంద్ర సూర్యనారాయణ దేవ్, మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడుతో పాటు ఎంతో మంది ప్రముఖులు నివాళులు అర్పించారు. గంట తిరుపతిరావు పార్థివ దేహాన్ని చూడడానికి జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పలువురు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, జిల్లా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిర పతిరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముల్లు రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, ఎండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు



లక్క వరపు కోట డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) మండలంలోని వివిధ గ్రామాల్లో గల క్రిస్టియన్ మతస్తులు తమ ఇష్టదైవ మైన జీసస్ పుట్టినరోజు (క్రిస్మస్ )వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా ఆయో గ్రామాల్లో గల చర్చిల్లో చర్చిల్లో జీసస్ కోసం అర్ద రాత్రి వరకు ఆయా చర్చి ఫాదర్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు కీర్తనలు ఆలపించి సందడి చేశారు గ్రామాల్లోపిల్లలు పెద్దలు క్రిస్మస్ ప్రచారాన్ని చేస్తూ పాపులను రక్షించేవాడు క్రీస్తు మాత్రమే అని గానం చేస్తూ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా క్రిస్టియన్ మతస్తులకు స్థానిక ఎమ్మెల్యే కోల లలిత కుమారి ఎల్ కోట మండలం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి శతజయంతి ఉత్సవాలు



బొబ్బిలి, డిసెంబర్ 25: మేజర్ న్యూస్ : భారతదేశంలో సుపరిపాలనకు పరమార్థాన్ని తెలియజేసిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా వారి దివ్యస్మృతికి ఘనంగా నివాళులు అర్పిస్తు న్నాను. సంస్కరణలే అజెండాగా దేశాన్ని వారు ముందుకు నడిపిన తీరు చిరస్మరణీయం. పారదర్శ కత, జవాబుదారీ తనంతో ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచిన తీరును నేటితరం రాజకీయ నాయకులు, యువత అధ్యయనం చేయాలి. వాజ్‌పేయి గారి జీవితం నుంచి స్ఫూర్తితో నిరాడంబర జీవితాన్ని.. దేశమే సర్వస్వమనే భావనను పెంపొం దించు కోవాలి. ఈ జయంతి కార్యక్రమంలో ఆర్.ఎస్. ఎస్.మాజీ జిల్లా సంఘ చాలక్ పెంట స్వామీ నాయుడు, చెలికాని కేశవ్ ఆర్.ఎస్. ఎస్. మరియు జిల్లా కార్యదర్శి ముగడ అనిల్, జిల్లా ఓబీసీ కార్యదర్శి కృష్ణమాచారి, జిల్లా లీగల్ సెల్ ప్రతినిధి ప్రణీత్, బొబ్బిలి మండలం అధ్యక్షులు శ్రీ తాడ్డి సత్యనారాయణ, తెర్లాం బీజేపీ అధ్యక్షులు గొల్లపూడి మధు ,జిల్లా కార్యవర్గ సభ్యుడు జగనా త్రినాథ్, శ్రీ ఎమ్. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.. అటల్ జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ శ్రీ పుల్లెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పుల్లెల శ్రీనివాసరావు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు ఏర్పాటుపై పలు గ్రామాల ప్రజల హర్షం



తెర్లాం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీ లు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వలన పలు గ్రామాల్లో హర్షాతి రేఖలు వెల్లువిరుస్తున్నాయి అందులో భాగంగా మండలంలో గల పూనువలస పంచాయతీ ఐదు గ్రామాలతో ఉన్న ఆ పంచాయతీని మరో అదనపు పంచాయతీ పెద్ద పాలవలస గ్రామాన్ని పంచాయతీ ఏర్పాటు ప్రకటించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో పూనువలస కాలం రాజుపేట చిన పాలవలస పెద పాలవలస జె .కొత్తవలస ఐదు గ్రామాలు ఒకే పంచాయతీ కావడంతో అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉండేవి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టడంతో పూనువలస పంచాయతీని కొత్తగా పెదపాలవలస పంచాయతీ ఏర్పాటుకు ఆ గ్రామస్తులు దరఖాస్తు చేసుకోవడంతో పంచాయతీ ఏర్పాటై అయితే ఆ గ్రామం తో పాటు నాలుగు గ్రామాలను మంచి అభివ ృద్ధి జరుగుతుందని తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు .అందుకు సర్వత్ర రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు అధికారులకు అనధికారులకు సర్పంచ్ రావు పల్లి రామమూర్తి ఆయా గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు



చీపురుపల్లి డిసెంబర్ 25 మేజర్ న్యూస్: పట్టణం లోని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చ్ కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకలలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడులు పాల్గొని సంఘ పాస్టర్ ధర్మారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల క ృష?, గవిడి సురేష్, సంఘం పెద్దలు సత్యనారాయణ రెడ్డి, కిషోర్, బుజ్జి మాస్టర్, దాలయ్య, మహంతి ఉమా, ఇప్పిలి తిరుమల పాల్గొన్నారు.

## ఘనంగా లోక రక్షకుడు యేసు ప్రభు క్రిస్మస్ వేడుకలు



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** ఈదినము పరిశుద్ధమైన దినము క్రైస్తువులులకు వేడుక దీనమని పాస్టర్ రెవరెండ్ ఎస్ ఐ. సురేష్ అన్నారు. బఎతీ బాబ్టిస్ట్ చర్చ్ క్రైస్తువులు అందరు ప్రార్ధనలు చేసిరి యువకులు భక్తి గీతాలు ఆలపించిరి లోక రక్షకుడు యేసు ప్రభు జన్మదినం ప్రముఖ్యతను కొనియాడిరి అందరు కలిసి సర్వ లోక రక్షకుని స్తుతించి ధ్యానించిరి నిన్నటి దినమున అరికాతోట గ్రామం లో క్రైస్తవ స్త్రీలు, పురుషులు, యువకులు ఘనంగా ర్యాలీ నిర్వహించిరి అందరు పరిశుద్ధ దేవుని పాటలు పాడుచు ప్రభువు గురుంచి చాటి చెప్పిరి క్రిస్మస్ రోజు చర్చ్‌లో ప్రార్ధన నిర్వహించారు అనంతరం ప్రేమతో ఒకరిని ఒకరు ప్రేమ పూర్వకముగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## 193వ రోజుకు జిందాల్ నిరసనలు

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలోని బొడ్డవర గ్రామంలో నిర్వాసితులు చేపట్టిన నిరాహార దీక్షలు నేటితో 193వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందరరేగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ మాట్లాడుతూ ఇప్పటికే వందమంది నిర్వాసితులను కోర్టును ఆశ్రయించగా, కోర్టును ఆశ్రయించిన రైతులకు న్యాయం జరుగుతుంటే మిగిలిన రైతులందరు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు జగన్ తెలిపారు.తమ సమస్యను విన్నవించుకోవడానికి అన్ని తలుపులూ తట్టిన నిర్వాసితులు, చివరకు న్యాయస్థానమే శరణ్యమని భావిస్తున్నారు. ఇదివరకే సుమారు 100 మంది నిర్వాసితులు కోర్టును ఆశ్రయించగా, వారికి అనుకూలంగా తీర్పులు వస్తుండటంతో కోర్టు ద్వారానే తమకు పూర్తి న్యాయం జరుగుతుందని భావిస్తున్నామన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**రామభద్రపురం, డిసెంబరు 25 (మేజర్ న్యూస్) :** ఏసుక్రీస్తు పుట్టినరోజు పురష్కరించుకొని మండలంలో గురువారం అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పండగను క్రిస్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఆరికతోట గ్రామంలో గురువారం తెల్లవారు జాము నుంచి చర్చిలో క్రిస్టియన్ భక్తులు పెద్ద ఎత్తున ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే రామభద్రపురం, కొట్టక్కి, సోంపురం, పాతరేగ, కొత్తరేగ, నర్సాపురం, రొంపల్లి, ఎనుబరువు గ్రామాల్లో ఫాస్టర్లు భక్తులతో కొవ్వత్తులు పట్టుకొని తిరువీధిలో తిరిగి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అలాగే క్రిస్మస్ కేక్కు కూడా కట్చేసి అందరికి పంచిపెట్టారు. అలాగే పలు చర్చిల్లో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఆరికతోట చర్చిలో పేదలకు వస్త్రదానం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆరికతోట మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల కుటుంబం ఎప్పుడు చిత్తశుద్ధితో పార్టీ కొరకు కష్టపడిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా ఉంటుంది

### మేమెప్పుడూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలమే-ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట డిసెంబర్ 25 (మేజర్ న్యూస్) :** నియోజకవర్గంలోని టిడిపి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు అన్నారు గురువారం లక్కవరపుకోటలో గల తన క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో "నా కార్యకర్త" అనే సమావేశం నిర్వహించిన ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ కార్యకర్తలే టీడీపీ పార్టీ కి వెన్ను ముక అని ప్రతి కార్యకర్త కి ఎప్పుడు అందుబాటులో ఉంటాము అన్నారు టాము కూడా పదవులు వున్నా లేకున్నా నిత్యం టీడీపీ కార్యకర్తలు గానే పని చేస్తాము అన్నారు అలాగే సమావేశంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తతో స్వయంగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకొని అండగా ఉంటానని భరోసానివ్వడం జరిగింది.

మీకు ఏ ఇబ్బందులు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని.. ప్రభుత్వ మరియు పార్టీ కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేకపోయిన అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ద్వారా నన్ను సంప్రదించవచ్చని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలు తన దృష్టికి తీసుకువచ్చిన కొన్ని సమస్యలను సంబంధిత వివిధ శాఖాధికారులతో అక్కడికక్కడే మాట్లాడడం జరిగింది. పార్లమెంట్ కమిటీలో నూతనంగా నియమితులైన గొరపల్లి రాము (ఉపాధ్యక్షులు), నక్కరాజు చినరాము (ఆర్గనైజింగ్ సెక్రటరీ) అభినందనలు తెలుపుతూ, నాయకులు కార్యకర్తలను మండలంలో కలుపుకొని సమన్వయంతో పని చేయాలని సూచనలు చేశారు మంత్రి నా రా రలోకేష్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్నారు అని అయన అడుగు జాడల్లో అందరు ముందుకు నడవాలి అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొర్లాం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ హవా!

### ఎన్నికలకు ముందే తేలిపోయిన అధికార పార్టీ బలం.! - ముందే చెప్పిన మేజర్ న్యూస్



**మెరకముడిదాం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** కొర్లాం గ్రామ పంచాయతీలో అధికార పార్టీ అండతో పంచాయతీ విభజనకు ప్రజాభిప్రాయ సేకరణ జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే. అధికారులు బుధవారం పెట్టిన ఈ విభజన తీర్మానం అతి, ఘోరాతి, ఘోరంగా వీగిపోయింది. 206 మంది గ్రామ సభకు హాజరైతే ఈ తీర్మానాన్ని 203 మంది వ్యతిరేకించారు. ఈ తీర్మానం పెట్టడానికి కారకులు, అధికార పార్టీలో ఒక మండల నాయకుడు అని అందరికీ తెలిసిన విషయమే. వెనుక నుండి బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ వాయించిన ఆ అధికార పార్టీ మండల నాయకుడుకు కొర్లాం ప్రజలు విభజన తీర్మానం ను వ్యతిరేకించి గట్టిగానే బుద్ధి చెప్పారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో అధికారం ఉంటే అన్నీ చేయొచ్చను అనుకుంటున్న సదరు అధికార పార్టీ మండల నాయుడుకు, తీర్మానంను ఓడించి దిమ్మ దిరిగి బొమ్మ కనిపించేలా చేసారు కొర్లాం పంచాయతీ 4 గ్రామాల ప్రజలు. ఈ ఎపిసోడ్ చూసిన వారికి "అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి. బోల్తా పడ్డావులే బుల్ బుల్ పిట్టా" 1958 నాటి పాత సినిమా పాట గుర్తుకు వచ్చింది .తాము ఒకటి తలస్తే దైవం వేరొకటి తలచింది అన్న సామెతకు బుధవారం జరిగిన కొర్లాం పంచాయతీ విభజన తీర్మానం సరిగ్గా సరిపోతుంది. కొర్లాం పంచాయతీ లో అధికార పార్టీ అండ, దండలతో పెట్టిన తీర్మానమును, ప్రతి పక్ష పార్టీ ఓడించి, కొర్లాం పంచాయతీలో బూర్లె. నరేష్ కుమార్ కుటుంబం తమ ఆధిపత్యానికి తిరుగులేదని నిరూపంచుకుంది. కొర్లాం లో బూర్లె. నరేష్ కుమార్ కుటుంబం ఆధిపత్యానికి, రాబోయే ఎంపీటీసీ ఎన్నికలకు ఇది ట్రైలర్ మాత్రమేనని రాజకీయ పరిశీలకు అంచనా వేస్తున్నారు. ఇక్కడ ఏ ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్సార్ పార్టీ కీ చెందిన నరేష్ కుమార్ హవా కు తిరిగి లేదని " మేజర్ న్యూస్"ముందే చెప్పింది. నిన్నటి విభజన తీర్మానం వీగిపోవడంతో, కొర్లాం లో అధికార పార్టీ బలమెంతో తేలి పోయింది. ఎక్కడ చూసినా ఇదే చర్చ" అరె " అధికార పార్టీ పెట్టిన విభజన తీర్మానం వీగి పోవడమా ! అంటూ పొలిటికల్ సర్కిల్లో చర్చలే, చర్చలు. మొత్తానికి అధికార పార్టీ అండతో పెట్టిన ఈ తీర్మానం కు రాజకీయ రంగు పులుముకొన్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్న గౌరవ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చీకటి మానవేంద్ర రాయ్



**బొబ్బిలి, డిసెంబర్ 25: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చీకటి మానవేంద్ర రాయ్ గారు గురువారం సాయంత్రం బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) గౌరవ న్యాయమూర్తిని స్వయంగా ఎదురెళ్ళి స్వాగతం పలికారు.ఆలయ పండితుల వేదోచ్చారణ నడుమ స్వామివారిని దర్శించుకున్నారు. గౌరవ ఎమ్మెల్యే బేబీనాయన ఆలయ విశిష్టతను, పూర్వ చరిత్రను గౌరవ న్యాయమూర్తి గారుకి వివరించారు. అనంతరం, వేదపండితుల ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.ఈ సందరరేగా గౌరవ న్యాయమూర్తి గారు మాట్లాడుతూ, ఎంతో ప్రాముఖ్యత ఉన్న బొబ్బిలి వేణుగోపాలస్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఎమ్మెల్యే బేబీనాయన దగ్గరుండి ఆలయ విశిష్టతను వివరిస్తూ, పూజలు చేయించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. న్యాయమూర్తితో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి బబిత, బొబ్బిలి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి రోహిణి రావు పార్వతీపురం 2వ అదనపు జిల్లా జడ్జి దామోదర్ రావు, ఏపీపీ గంటి శర్మ, తహసీల్దార్ ఎం.శ్రీను, పట్టణ సీఐ కె.సతీష్, బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## 30న రామతీర్థంలో గిరి ప్రదక్షిణ : రామతీర్థం సేవా పరిషత్ పిలుపు



**నెల్లిమర్ల (మేజర్ న్యూస్) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 30వ తేదీన రామతీర్థంలో గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్టు రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్ తెలిపారు. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో ప్రతీ ఏటా జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఈసారీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. రామతీర్థం ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి 7.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనాలు వుంటాయని, శ్రీరామస్వామి వారి దర్శనం చేసుకోవచ్చునని చెప్పారు. తర్వాత కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం నిర్వహించి, గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుందని తెలిపారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈసందరరేగా ఆలయ అర్చకులు కరపత్రాలు ఆవిష్కరించారు.

# ఐక్యంగా ముందుకు వెళదాం

## – నూతన ప్రెసిడెంట్‌గా పారిశర్ల



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కార్మిక కుటుంబం అంతా కలిసి కట్టుగా ఐక్యం గా ముందుకు వెల్దామని పాలకొండ మోటార్ కార్మిక సంఘం నాయుకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పాత బస్టాండ్ ఆవరణలో మోటార్ కార్మిక యూనియన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది. నూతన కమిటీ లో భాగంగా ప్రెసిడెంట్ గా పారిశర్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పాలకొండ ప్రసాద్ రావు, సెక్రటరీ గా సవర చంటి, కడగల పురుషోత్తం, కోశాధికారి మద్ది చంద్ర శేఖర్, కమిటీ మెంబర్లు గా మజ్జి త్రినాద్, పైల మెహనరావు, కుర్మాన రాజు, గుమ్మిడి జనార్ధన, బుర్రి కృష్ణ, రానా కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

# పాలకొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణంతోపాటు మండల పరిధిలోఅన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ప్రధానంగా పాలకొండ పట్టణ పరిధిలో ఉన్నటువంటి ఆర్ సిఎం చర్చిలో క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఎన్ కె రాజపురం జంక్షన్‌లో ఉన్నటువంటి గుడ్ న్యూస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చర్చి ప్రాంగణాన్ని విద్యుత్ కాంతులతో ప్రత్యేక అలంకరణ చేశారు సారోన్ చర్చిలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు పాలకొండ మండల పరిధిలో గరుగుబిల్లి లుంబురు రాజుపేట తదితర గ్రామాల్లో క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు మత సామ్రస్యానికి ప్రతీకగా ఆర్సీఎం చర్చిలో పట్టణ ప్రజలు ఏసుప్రభును దర్శనం చేసుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ చర్చిలలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

# రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** పట్టణములోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కూనిరెడ్డి వెంకట్రావు తన తండ్రి కూనిరెడ్డి సన్ని బాబు జయంతిని పురస్కరించుకొని సామాజిక హాస్పిటల్లో గురువారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు కడారి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి విరాళం



**చీపురుపల్లి డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** పట్టణంలోని జి అగ్రహారంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పూర్ణ పుష్కలాంబా సమేత అయ్యప్ప స్వామి వారి సన్నిదాన నిర్మాణ కార్యక్రమానికి చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్ దంపతులు రూ.10 వేలు విరాళం గురువారం నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బురాడ గురునాయడు, వార్డ్ సభ్యులు బురాడ మహేష్, తలచిట్ల రాము, గురుస్వామీ జి.సంతు, శీర రవి, బొత్స మధు, ఎం.కాశీ, పెద్దిరాజు పాల్గొన్నారు.

# ముక్కోటి (వైకుంఠ) ఏకాదశికి ఏర్పాట్లు

## – దేవస్థానం ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి – శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం



**గరుగుబిల్లి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా తోటపల్లి శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీన ఉత్తర (వైకుంఠ) ద్వార దర్శనం కార్యక్రమమును ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈమేరకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీకోదండరామ స్వామి ఆలయంలో ఉదయం ఎనిమిది గంటలకు శ్రీకోదండరామ స్వామి ఆలయం నుండి శ్రీస్వామి వారి ఉత్సవము మూర్తులు తిరువీధి మహోత్సవ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బండ్ల మూడి శ్రీనివాస్ గురువారం తెలిపారు. అత్యంత పవిత్రమైన ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి పర్వ దినం ఉత్తర ద్వారం ద్వారా భక్తులు శ్రీ కోదండరామస్వామిని దర్శించుకోవాలని దేవస్థానం కార్య నిర్వహణాధికారి కోరారు. ఈకార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద ములు స్వీకరించాలని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ కోరారు.

# ఒకే గ్రామంలో ఏడు చెరువుల ఆక్రమణ

## ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరశర్ల



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలోని కిల్తంపాలెంలో ఏడు చెరువులు ఆక్రమణకు గురైనంతవరకు అధికారుల దృష్టికి రాలేదంటే ఆ గ్రామానికి పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేరు, వీఆర్వో ఏం చేస్తున్నట్లు , రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఇంజనీర్, ఈవోపీఆర్ ఫీల్డ్ విజిట్ చేయడం లేదా, మండల తాసిల్దార్, ఎంపీడీవో కాపాడవలసిన చెరువుల వాస్తవ పరిస్థితిని కింద స్థాయి ఉద్యోగులు, అధికారుల నుంచి తెప్పించుకోకుండా ఎందుకున్నారు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని కిల్తంపాలెం పంచాయతీలోని ఆక్రమణకు గురైన చెరువులను వారి బృందంతో కలిసి గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతుల కన్నీళ్ళకు, పశుపక్షాదులు అంతరించిపోవడానికి, భూగర్భలాలు తగ్గిపోవటానికి, భవిష్యత్ తరాల మనుగడ ప్రమాదంలో పడటానికి కారణం అవుతున్న వీళ్ళందరికీ ఏ శిక్ష విధిస్తే సరిపోతుందని ప్రశ్నించారు. ఒకపక్క రైతులు చావులు, పశుపక్షాదుల ఆర్తనాదం, భవిష్యత్ తరాల మనుగడ వీళ్ళకి చీమకుట్టినట్టు కూడా ఉండదా, వీళ్లు అసలు మనుషులేనా అనే అనుమానం కలుగుతుందన్నారు. రైతులు కోసం, పశు పక్షాదులు కోసం , భవిష్యత్ తరాలు మనుగుడు కోసం ప్రతి ఒక్కరం వీళ్ళు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేద్దామని తెలియజేశారు. వీళ్లకు శిక్ష పడే వరకు పోరాడుదాం, మన ప్రజలను మనమే కాపాడుకుందాం అనే నినాదంతో చెరువులను కాపాడుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి



**లక్కవరపు కోట డిసెంబర్ 25 మేజర్ న్యూస్) :** మండలంలోని గనివాడ గ్రామంలోగురువారం బిజెపి మండల అధ్యక్షులు కోన మోహన్ రావు అధ్యక్షతన మాజీ ప్రధాని భారతరత్న వాజ్పేయి శత జయంతిని నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు జి.సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ, సిహెచ్ అప్పారావు కలసి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు కోన మోహన్ మాట్లాడుతూ వాజ్పేయి ప్రధానిగా వున్నా హయాంలోనే నేటి దేశ అభివృద్ధికి మొదటి పునాది వేశారని ఆనాడు అణు పరీక్షలు ద్వారా భారతదేశ సత్తాన్ని ప్రపంచానికి చాటారని, ఆయన ప్రవేశపెట్టిన స్వర్ణచతురుజే రోడ్ల ద్వారా దేశ అభివృద్ధి పరుగు తీసింది అని కొనియాడారు, స్వార్థ రాజకీయాలతో కుల,మత విద్వేషాలు రెచ్చ గొట్టి రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం త్వరలో ముగుస్తుంది అని ఈ. అంధకారం అస్తమిస్తుంది అని బీజేపీ, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం నికసిస్తుంది అని వాజ్ పేయ్‌గ ఆనాడు తెలిపారు అన్నారు అవిశ్వాస తీర్మానంలో ఒక్క ఓటు తేడాతో ఓడి ప్రధానమంత్రి పదవి కోల్పోయిన ఆయన పదవి కోసం అడ్డదారి తొక్కలేదుఅని. ప్రజాస్వామ్య విలువలు కాపాడారు అన్నారు. ఆయన రాజకీయ జీవితం యువతకు, నేటి రాజకీయ నాయకులుకు ఆదర్శం కావాలన్నారు.

సీనియర్ నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ వాజపేయి ప్రవేశపెట్టిన సర్వశిక్షఅభియాన్, విద్యార్థులుకు మధ్యాహ్నభోజన పథకం ఇప్పటికి అమలు అవుతుంది అని , గ్రామ సడక్ యోజన వలన ప్రతి గ్రామానికి రోడ్లు వచ్చాయి అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఎంపీ బిజెపి పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదని ఒకప్పుడు కాంగ్రెస్ నాయకులు అన్నారు అని అయితే. దానికి సమాధానంగా ఈరోజు బిజెపి బంగపడి ఉండొచ్చు కానీ భవిష్యత్తులో బిజెపి పార్టీ దేశమంతా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని వాజపేయ్ చెప్పిన మాటలు గుర్తు చేశారు. నేడు దేశంలో 20 రాష్ట్రాలకు పైగా బిజెపి అధికారంలో ఉండడం ప్రజలకు బిజెపి ప్రభుత్వంపై ఉన్న నమ్మకం ను తెలియజేస్తుంది అని మోడీ హయాంలో బీజేపీ దేశం ను మరింత అభివృద్ధి పదంలో నడుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియామకాలకు కృతజ్ఞతలు



బాడంగి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : విజయనగరం పార్లమెంటు తెలుగుదేశం పార్టీలో ఇటీవల చేపట్టిన నియామకాలకు గాను తమకు అవకాశం కల్పించిన బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్.వి.వి.ఎస్.కే. రంగారావు (బేబీ నాయున), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడుకు గోవిందరాజులు ఏ. సత్యనారాయణలు కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ జిల్లా ట్రెజరీగా బాడంగి మండలం కోడూరు గ్రామానికి చెందిన అడ్డా గోవిందు రాజును, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శిగా పెద్దపల్లి గ్రామానికి చెందిన ఆవు సత్యనారాయణను నియమించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు గారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరికీ నమస్కారాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి ఈ నియామకాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

## కొండకర్ల లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో ఉన్న ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పీలా తులసీరామ్ అచ్చుతాపురం మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు , స్టేట్ కాపు కార్పొరేషన్ చైర్మన్ శివ అప్పారావు గుడివాడ జయ కుమార్ ( ఎంపీటీసీ ) ఈ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.కొండకర్ల గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ దాసరి నరసింగరావు , కొండకర్ల గ్రామ టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డపు సుధాకర్ ,కోసూరి భాను ప్రకాష్ , అడప సూరిబాబు , పాసిల అప్పలరాజు మరియు గోవింద్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి దహన్ దివస్ కార్యక్రమం



**నర్సీపట్నం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో అబిడ్ సెంటర్లో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి దహన్ దివస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు పెరగడానికి మను అనే బ్రాహ్మణుడు మనుధర్మ శాస్త్రం రాసి మనుషుల మధ్య చిచ్చుపెట్టి కులాలను అంటగట్టాడని, శూద్రులు బ్రహ్మ పాదాల నుండి పుట్టారని కావున శూద్రులు ఎక్కువ జాతి వాళ్ళకి సేవలు చేయాలనే తప్పుడు ఆలోచనలతో ఆధర్మశాస్త్రాన్ని రాశారన్నారు. కులాలు పోయి మనుషులందరూ సమానంగా ఉండాలంటే మనస్మృతి ఉండకూడదనే ఉద్దేశంతో 1927 డిసెంబర్ 25 తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన అనుచరులతో మనస్మృతి ప్రతులను తగలబెట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఈరోజు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నర్సీపట్నంలో గత ఐదు సంవత్సరాల నుండి బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు బహుజన బొట్టా నాగరాజు, కొల్లు గంగాధర్, నాగేశ్వరావు, ఈశ్వరరావు,అప్పలనాయుడు, సూరిబాబు, బుల్లిబాబు, రాజకుమారు, ఈశ్వరమ్మ ఈ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడిగా తమరాన సింహాద్రి అప్పన్న దాసు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడిగా మండలంలో ఎల్బీపురం కి చెందిన తమరాన సింహాద్రి అప్పన్న (దాసు) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దాసు గతంలో లోపూడి ఎంపీటీసీ గా, ఎల్బీపురం సర్పంచ్ గా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పనిచేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తమరాన సింహాద్రి అప్పన్న (దాసు) తెలిపారు.

## నేడు లంకెలపాలెం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం

**పరవాడ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం ఎస్ఎస్ - నిర్వహణ పనులు మరియు చెట్లు తొలగింపు కారణంగా 26వ తేదీ శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా 33/11 కె.వి.లంకెలపాలెం ఎస్ఎస్ ఎల్ సి తీసుకుంటున్నందున ఈ క్రింది తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని గురువారం కసింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పెదముషిడివాడ పంచాయతీ మరియు వారి నివాస గ్రామాలలో - గండివానిపాలెం, నక్కవానిపాలెం, విజయరాంపురం, పచ్చికోరువానిపాలెం, ఇ-మర్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మసిటీ కాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, లంకెలపాలెం మొత్తం ప్రాంతాలు - వినాయక నగర్, శ్రీ రామ్ నగర్ కాలనీ, గంజిపేట, శ్రీ రంగ నగర్ కాలనీ, లంకెలపాలెం పారిశ్రామిక ప్రాంతం, గొల్లపేట, గంగిరెడ్ల కాలనీ, లంకెలపాలెం జంక్షన్, లంకెలపాలెం పాత గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నందున వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్నేహితురాలి కుటుంబానికి తన చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు. వడ్డాది కేఏడి జడ్పీ హైస్కూల్లో 1998-99లో టెన్త్ పూర్తి చేసిన కే.అప్పారావమ్మ భర్త కరణ ఐటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అప్పారావమ్మతో కలసి టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు స్పందించి రూ. 45,500లు వైద్య ఖర్చుల నిమిత్తం సమకూర్చారు. గురువారం వడ్డాది లో అప్పారావమ్మ కుటుంబాన్ని పరామర్శించి సంబంధిత నగదును అందజేశారు. స్నేహితురాలికి ధైర్యం చెప్పి ఆమె భర్త త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల దొండా రమేష్, ఎస్ వెంకట్, వి కిషోర్, తమ్ము నాయుడు, కొండబాబు ఎమ్ ఎమ్ నాయుడు, ఏ. నానాజీ పాల్గొన్నారు.

## బత్తుల తాతయ్య బాబుకు శుభాకాంక్షలు వెల్లువ




**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన బత్తుల తాతయ్యబాబును వడ్డాది గ్రామంలోని ఆయన నివాసంలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కలిగొట్ల గ్రామానికి చెందిన టీడీపీ ప్రధాన కార్యదర్శి డిడి నాయుడు, ఆధ్వర్యంలో బత్తులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మిల్క్ సొసైటీ అధ్యక్షులు, మాడుగుల నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గొర్రిపోటు నరసింహమూర్తి, గ్రామ ప్రధాన కోటకాల లక్షణరావు, బండారు రామారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఎం నేత అప్పలరాజు ను వెంటనే విడుదల చేయాలి



**నక్కపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** సిపిఎం నేత అప్పలరాజు ను వెంటనే విడుదల చేయాలంటూ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మైలపల్లి మహేష్ బాబు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూసిపిఎం అప్పలరాజు అక్రమ అరెస్టును తప్పుడు కేసులను ఖండిస్తున్నఅన్నారు. గురువారము బృందావనం కాలనీలో రాజయ్య పేట మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే సిపిఎం అప్పలరాజును అరెస్ట్ చేశారని ఇటువంటి రాజకీయ కక్షలు పెట్టి ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై కీలకపాత్ర పోషిస్తున్న ప్రజా ఉద్యమ నాయకుడు పై ఎలాంటి తప్పుడు కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టు చేయడమైనది దుర్మార్గమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళ దేముడు,బొంది నూకమ్మ, కోర్లయమ్మ, జగదీష్పాల్గొన్నారు

## రైతులు పొలాలకు వెళ్లే రహదారులలో సోలార్ లైట్లు ఏర్పాటు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని వడ్డాది లో గురువారం సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ సిఫారసు మేరకు కడప వైసిపి రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథరెడ్డి తన ఎంపీ గ్రాంట్ నుండి రూ. 15 లక్షలు నిధులు విడుదల చేశారు. వీటిలో రూ. 10 లక్షలతో కొండెంపూడి లో స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. మిగిలిన రూ. 5 లక్షలతో వడ్డాదిలో రైతులు పొలాలకు వెళ్లే వివిధ రహదారులలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,జడ్పీటీసీ దొండా రాంబాబు ఆధ్వర్యంలో వడ్డాది కస్బా రోడ్డు, స్మశాన వాటికలు వద్ద 20 సోలార్ లైట్లు బిగించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి గుడివాడ సహకారంతో వైసీపీ రాజ్యసభ ఎంపీల నుండి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు జోగా కొండబాబు,స్థానిక వార్డు సభ్యులు గుమ్మడి ప్రసాదు, బొబ్బరి ఈశ్వరరావు,మురళి,వైసీపీ నేతలు మస్తాన్,తురాయి మనోహర్,బైన సన్యాశిరావు,ఎస్.కొండబాబు,గండిబోయిన శ్రీను, తదితరులు, పాల్గొన్నారు.

## భీమిలి లో విద్యుత్ షాక్‌తో సెక్యూరిటీ గార్డ్ మృతి



**భీమిలి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం రేఖవాని పాలెం పంచాయితీ కీటిన్ పేట సమీపంలో జి పి ఆర్ హౌసింగ్ లేఔట్ లో గురువారం విషాదం చోటు చేసుకుంది. బ్యాంకు కాలనీలో నివాసం ఉంటున్న సమ్మిడి గెద్దప్ప జి పి ఆర్ హౌసింగ్ లేఔట్ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. నిర్మాణ దశలో ఉన్నటువంటి భవనానికి సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో మోటార్ స్విచ్ వేయడానికి అని వెళ్లి విద్యుత్ షాక్ కు గురయ్యి, అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు భీమిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీ కలిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డుపల్లి



**రణస్థలం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** విజయనగరం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీకి ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి వైస్ ప్రెసిడెంట్ గా టిడిపి సీనియర్ నాయకులు వడ్డుపల్లి శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాల బొమ్మన వెంకటేశ్వరరావు నియమితులయినందున ఇరువురు గురువారం ఎంపీ కలిసెట్టి అప్పలనాయుడు క్యాంప్ కార్యాలయంలో ఎంపీని మర్యాదపూర్వకంగా కలవగా,ఎంపీ వారిద్దరిని సత్కరించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రేస్ గాస్పల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



**ఆమదాలవలస, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం కృషాపురం గ్రేస్ గాస్పల్ చర్చిలో గురువారం క్రిస్టమస్ సంబరాలు మహోగణముగా జరిపించారు. ఈ సంబరాల్లో దేవుని యొక్క శాంతి సందేశాన్ని దైవజనులు జి.శామ్యూల్ వరం యేసుక్రీస్తు జననం గూర్చి, ఆయన ప్రేమను గురించి బోధించిరి. గ్రేస్ గాస్పల్ చర్చ్ సంఘ కాపరులైన దైవజనులు జి.క ృపావరం నయోమి దంపతులు పేదలకు వస్త్రములు పంపిణీ చేసి, చిన్నారులకు చక్కని బహుమానవులు అందజేశారు. ఆరాధన దేవుని సేవకురాలు దయామని ఆరాధన చేసిరి. యవనస్తులు నాత్యములతో ప్రభువును ఘనపరిచారి. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా బోర గోవిందరావు, జె.కె. వెంక బాబు, బోర చిన్నమనాయుడు, డాక్టర్. తాతయ్యలు, గౌరీ నాయుడు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆనందోత్సవాలతో క్రిస్మస్ వేడుకలు



**ఆమదాలవలస, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణం గేటు ప్రాంతం చిట్టమ్మ కోటర్స్ లో గల షిలోహు ప్రార్థన మందిరం మెండ విమలమ్మ స్వచ్ఛ్చుందా సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం దైవజనులు జి యేషాయ పాస్టర్ వాక్యం అందించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధి శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. సుమారు 50 మంది పేదలకు సంస్థ అందించిన వస్త్రాలు పంపిణి చేసి 2026 నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మెండ శ్రీనివాసరావు, సెక్రటరీ శంకర్ ప్రసాద్, నైరా కాలేజీ ఎ ఎ వో టీ అరుణ్ కుమార్, కోరమండల్ సీనియర్ మేనేజర్ పృథ్వీలాల్ బెహరా, బి ఆర్ నగర్ అధ్యక్షులు పి మోహన్ రావు, గేట్ పెద్దలు కృష?మూర్తి మాస్టర్, వెంకటేష్, జనార్ధనరావు, క ృషా?రావు, సుధాకర్, సంస్థ ప్రతినిధులు జయంత్, తరుణ్, విజయ్, మాధవి, నీలిమ, సౌమ్య, హర్షిత సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బీహారి వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న

: ఎమ్మెల్యే ఎన్ఈఆర్



**రణస్థలం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అమరావతి డిసెంబర్ 25 మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి శతజయంతి వేడుకల్లో భాగంగా అమరావతి లో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహనకి ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పరిచయం చేశారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేసిన: పిన్నింటి



**రణస్థలం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయితీ బండిపాలెం గ్రామంలో అంబేద్కర్ యూనియన్ వారి కోరిక మేరకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గురువారం భూమిపూజ ను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం ఆద్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు చేసారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు చేతనైన మంచి పని చేయడమే ముఖ్య ఉద్దేశం అని ప్రజల సంతోషం నా సంతోషం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ అప్పలనాయుడు, గొర్ల హరి, జనార్ధన్, రమణ, చందక రమణ, రమణ, సూరి, చంటి, వార్డు మెంబర్లు పెంటయ్య, రాము మాస్టర్, ప్రేమ, చందు నాయుడు, గోవిందు, అంబేద్కర్ యూనియన్ సభ్యులు పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాజ్ పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

**- బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ**



**టెక్కలి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** వాజ్ పేయి జీవితం భావితరాలకు సూర్తిదాయకమని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి మార్కెటింగ్ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఆటల్ బీహార్ వాజ్ పేయి 101 వ జయంతి సందరరేగా మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందరరేగా రాంజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా చేసుకోవాలని అన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే లక్ష్యంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చూడాలనేదే ఆయన ఆశయమని, దానికి అనుగుణంగా ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగులు వేస్తున్నారని, ఆ అడుగులో మనం అందరం భాగస్వాములై ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ జన్నీ పరమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నడుకూరు లక్ష్మీనారాయణ, నందిగామ మండల అధ్యక్షులు ఏదురు కామరాజు, చింతాడ శ్రీను,ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిస బాబూరావు, నాగేంద్ర రాజు,సంపత్ రావు రమేష్, కిషోర్, పోలాకి క ృష?వేణి,ఫోటోజు అశ్విని,కామేశ్వరి, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీ. ఎస్. గుప్త జయంతి



**నరసన్నపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమరయూదుల సంఘం అధ్యక్షులు టంకాల శశిభూషణ గుప్త 116 వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నరసన్నపేట లో జరిగాయి. స్థానిక ఎస్ వి సి టి ఆఫీస్ వద్ద ఆయన శిలా విగ్రహానికి పలువురు పెద్దలు పూల మాలలు వేసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దలు, కె. చంద్ర భూషణ గుప్త, ఎస్. బాబు, టి. జోగారావు వి. కేశవరాజ్, ఐ. సూరిబాబు, సదాశివుని . ఎం. సుధాకర్, పి. కర్రేన్న, జి. సాయి, ఎస్. వి సి టి. సిబ్బంది డి. రమేష్, పి. కాంతారావు, బి. ఎల్. శర్మ, కరుణ, ఎస్. రామారావు, లక్ష్మి, బి. లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సరుబుజ్జిలి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల మధ్యాహ్నాం 2 గంటల వరకు అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా కొత్త బ్రేకర్ అమర్చుట, విద్యుత్ లైన్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిశీచుట, ఇతర మరమత్తులు పనులు చేయుటకు మండల పరిధిలో గల అన్ని 11కే. వీ లైన్స్, గ్రామాలు అంతరాయం కలుగుతుందన్నారు. మండలంలో ఉన్న సరుబుజ్జిలి, సలంత్రి, కొత్తకోట, రొట్టవలస, రావివలస, వేంకటాపురం, పాలవలస, పురుషోత్తపురం, అలమజీపేట, కూన జమ్మన్న పేట, కాగితపల్లి, ఎరగం, తెలికిపెంట, సుబ్బపేట, పెద్దసవాలాపురం, కొండ్రగూడ వెన్నెలవలస, చిగురువలస సూర్యనారాయణపురం,గోనెపాడు, విజరాంపురం, బప్పడంతదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.



# సర్వ మానవాళికీ గొప్ప శుభదినం క్రిస్మస్ వేడుక



**- ఎస్ఐ వి. సత్యనారాయణ**

**- ఊరు, వాడల ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** సర్వ మానవాళికి గొప్ప శుభదినం క్రిస్మస్ పండగని స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ అన్నారు. మండలంలోని కాశీపురం సీయోను ప్రార్ధన మందిరంలో నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ. బిషప్ టైటస్ గొర్లె, గ్రేస్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సత్యనారాయణ కేక్ కట్ చేసి క్రీస్తు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలి బాబు దంపతులు సభ్యులకు వస్త్ర దానం చేశారు. అంతకుముందు జరిగిన క్రిస్మస్ ఆరాధనలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆరాధనకు వచ్చిన అతిథులను సంఘ సభ్యులు సత్కరించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. దీంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగ దినం సందర్భంగా ఊరు, వాడల సందడి వాతావరణం నెలకొంది. ఏ కొత్తపల్లిలో పాస్టర్ సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, సర్పంచ్ వెంకటరమణ పాల్గొని కేక్ కట్ చేశారు. వద్రపాలెం చర్చిలో దైవజనులు బంగారి సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బి. కింతాడ గ్రామంలో పాస్టర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి పాల్గొని చర్చ్ అభివృద్ధికి 5000 రూపాయలు విరాళంగా అందించారు. పలు చర్చిల్లో ఆట, పాటలతో చిన్నారులు ప్రత్యేక వేషధారణలతో అందరిని అలరించారు.

# అచ్యుతాపురంలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



**అచ్యుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు మంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేవిఎస్ రాజు,పల్లి రాజాబాబు, కర్రి వెంకటస్వామి నాయుడు, ఎండబల్లి రాజు,బండారు నాయుడు,భీమిని జోగినాయుడు,తురాయి శ్రీరాములు, సిరా చిరంజీవి, పెంటకోట జయ అప్పారావు, మల్ల రామ జోగినాయుడు, చిన్ని రమణ,ఎల్లపు రాజేశ్వరరావు, దొడ్డి అప్పారావు,వంకా క ృషా?రావు, కూండ్రపు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి భజన పోటీలు



**మునగపాక, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో జిల్లా స్థాయి భజన పోటీల గోడపత్రిక ను స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆవిష్కరణ చేశారు నాగులాపల్లి స్వయంబుగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామీ వారి తేదీ 30 న వైకుంఠ ఏకాదశి సుభసందర్భముగా జిల్లాస్థాయి భజన పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు, తెలుగు సాంప్రదాయాల పండుగలకు ఆనవాయితీగా వస్తున్న ఈ భజన పోటీలకు వివిధ గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో భజన బృందాలు, భక్తులు విచేయుచున్నారు ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్ పర్సన్ యల్లపు వెంకటభాస్కర్ రావు, ఆలయ చైర్మన్ దాడి ప్రకాష్, హిందూ పరిషత్ చైర్మన్ కర్రి వాసు,రాజునాయుడు, సత్యన్నారాయణ, హరి పాల్గున్నారు.

# హ్యాపీ కిడ్స్ వారి క్రిస్మస్ వేడుకలు



**మునగపాక/ అనకాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** స్థానిక వుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో కరస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్టి పొట్టి చిన్నారులంతా బుజ్జి బుజ్జి శాంటా క్లాస్, దేవదూత, జీసస్ తదితర క్రిస్మస్ ప్రధాన వేషధారణలతో పాఠశాలకు విచ్చేసి చూపరులను విశేషంగా ఆకర్షించారు. ప్రిన్సిపల్ సునీత క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ చిన్నారులచే నృత్యం చేయించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదు

**మునగపాక, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో ఉన్నటువంటి గ్రామాలకి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ కారణంగా 26వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు వేస్తున్నట్లు కసింకోట డివిజన్ ఆఫీస్ ఈ ఈ రామకృష్ణ, తెలిపారు ఏ ఈ జగదీశ్ లైన్ ఇన్స్పెక్టర్ రవి మాట్లాడుతూ ,మునగపాక నాగులపల్లి అరబుపాలెం ఒంపోలు ,ఉమ్మలాడ, తిమ్మరాజుపేట వాడ్రపల్లి పాత నాగవరం కొత్త నాగావరం మరికొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున గ్రామ ప్రజలు దీని గమనించి ప్రజలు సహకరించవలసిందిగా తెలిపారు.

# హిందూ సమర సతా సేవా సంస్థ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం




పాయకరావుపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం మంగవరం గ్రామంలో హిందూ సమరసతా సేవాసంస్థ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహొజ్వల ఆశ్రమం వ్యవస్థాపకులు భగవాన్ శ్రీ బాబా మహాదేవ్ పాల్గొన్నారు.ముందుగా గ్రామంలోని శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సుమారు వెయ్యిమంది తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పరిసర గ్రామాలకు చెందిన భజన బృందాలు,కోలాట బృందాలు ఆయా గ్రామాల నాయకులు భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సభ నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగతా శ్రీనివాస్,దేవరపు ఆనంద్,సర్పంచ్ వంగలపూడి రామారావు,కట్టా వీరబాబు,వేముల రమణ,కొనే శివ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు



పాయకరావుపేట, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం కొత్త పోలవరం గ్రామం లో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ధూళి నూకరాజు ఆధ్వర్యం లో భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆయన విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పాకలపాటి రవిరాజు,పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీరంగం రమేష్,జిల్లా కార్యదర్శి దాడిశెట్టి ఈశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీను,మండల అధ్యక్షులు జోగినాయుడు మాస్టర్,మంచాల గాంధీ,పోలినాటి నానాజీ, సేనాపతి గణేష్,వేగి శివాజీ,రామగోవింద్,పైలా కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కోటబొమ్మాళి, డిపెంబరు 25, మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కోటబొమ్మాళి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట కిస్టుపురం, నీలం పేట, తాటిపర్తి, మహా సాహెబ్ పేట, పట్టుపురం, చీపుర్లపాడు, అక్కయ్య వలస, జీయన్న పేట, తర్లిపేట, జర్జంగి, కస్తూరి పాడు, దుప్పులపాడు, శ్రీ జగన్నాధపురం, సరియా బొడ్డపాడు, యలమంచిలి, గంగారం, లఖందిద్ది పంచాయతీల పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని టెక్కలి ఈఈ కే నరసింహ కుమార్ తెలిపారు.

## సీపీఎం అనకాపల్లి జిల్లా నాయకుడు ఏం.అప్పలరాజు పై పెట్టిన తప్పుడు పీ డి యాక్ట్ కేసులు వెంటనే ఎత్తి వేయాలి



**డుంబ్రిగుడ, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే గంజాయి మాదక ద్రవ్యాలు విక్రయాలు చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలి తప్ప ప్రజా ఉద్యమ నాయకులపై తప్పుడు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని సిపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లోసురేంద్ర తీవ్రంగా ఖండించారు తక్షణమే పెట్టిన తప్పుడు కేసులు రద్దు చేసి భేసురత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ పరిశ్రమకు వ్యతిరేకంగా గత ఐదు నెలలు నుండి మత్స్య కారులు అందోన చేస్తున్నారని దీనికి మద్దతు ఇచ్చినందుకు అప్పలరాజుపై ఇంతటి క్రూరమైన కేసులు ప్రభుత్వ పోలీసులు పెట్టారని అగ్రహం వ్యక్తం చేశారు,అదికారంలోకి రాక ముందు బల్క్ డ్రగ్ పరిశ్రమకు వ్యతిరేకంగా మాట్లాడిన తెలుగుదేశం కూటమి నాయకులు అధికారం వచ్చిన తర్వాత మత్స్య కారులకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటువంటి తప్పుడు కేసులు పెట్టి మత్స్యకారుల ఉద్యమాన్ని ఆపలేరని సిపిఎం నాయకులు పీడీ యాక్ట్ కేసులకు బెదిరింపులకు భయపడేది లేదని,పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాకపోతే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చ రించారు. పోలీసులు అప్పలరాజు పై పెట్టిన తప్పుడు కేసులన్నీ రద్దు చేసి,భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే గంజాయి మాదక ద్రవ్యాలు విక్రయాలు చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలి తప్ప ప్రజా ఉద్యమ నాయకులపై కాదని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ బి పోతారాజు, పీ సత్యనారాయణ, పి శ్రీను పీ మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు మార్గము అనుసరణీయం




**జలుమూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని పాగోడు చర్చిలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనముగా జరిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ,స్థానిక సర్పంచ్ దామ మన్మధరావు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయము అని గురువారం పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ మాట్లాడుతూ దేవుడు మనల్ని ప్రేమించాడు ఇది దేవుని వార్తా అని పేర్కొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలును బగ్గు రామకృష్ణ, స్థానిక సర్పంచి దామ మన్మధరావు.. చర్చి పాస్టర్ ఎల్ ఓనీసిమ మాట్లాడుతూ దేవుని వాక్యము దీపము, అగ్ని,విత్తనము, ఆహారం వంటిదని అన్నారు. ఏసుక్రీస్తు జన్మదినము గురించి పరిశుద్ధ ఆత్మ ద్వారా అతను జన్మించాడని అన్నారు. యేసు లాగా మన జీవితం కొనసాగాలని సర్పంచ్ అన్నారు అనంతరం కేకును బగ్గు రామకృష్ణ కట్ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బగ్గు గౌతమ్, పాస్టర్ ఎల్ కృప వర్మ, స్థానిక ఎంపీటీసీ చందన బాబు, త్రినాధ రావు, పిన్నింటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభించిన

: సి ఐ చింతాడ

– టోర్నమెంట్ లో పాల్గొంటున్న 90 జట్లు



**కొత్తూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత హైదరాబాద్ కు చెందిన సామాజిక వేత్త బామిడి రాజు ఆర్థిక సహాయం తో తన మాత ృమూర్తి స్వర్గీయ సుశీల జ్ఞాపకార్థం ఒంద్రుజోలలో క్రిస్మస్ పర్వదినాన నిర్వహిస్తున్న క్రికెట్ టో ర్నమెంట్ ను కొత్తూరు పోలీస్ సర్కిల్ ఇనెస్పెక్టర్ చింతాడ ప్రసాద రావు లాంచనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంచార్జి యంపిడిఓ బివియస్ ప్రసాదరావు (రాంబాబు) హాజరయ్యారు. సిఐ ప్రసాదరావు బ్యాటింగ్ చేసి టోర్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, టోర్నీ స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని, ఓటమి చెందితే ఆది విజయానికి నాందని అన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన యంపిడిఓ బివియస్ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మెగా టోర్నమెంట్ నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. స్నేహ పూర్వకంగా టోర్నీ నిర్వహించుకోవాలన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమాన్ని హనుమాన్ యూత్ సభ్యులు పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం లో గెడ్డవలస కమలాకరరావు, నిమ్మగడ్డ కృష?మూర్తి, మండల టిడిపి యూత్ అధ్యక్షులు వెంకటరమణ, బర్రె గోవిందరావు, కోపరేటివ్ డైరక్టర్ అరుబోలు దశరథరావు,నీటిసంఘం అధ్యక్షులు బామిడి సుందరరావు , గేదెల సోమేశ్వరరావు, ధర్మారావు , హనుమాన్ యూత్ సభ్యులు, పాల్గొన్నారు. మొదటి రోజున కొత్తూరు టీమ్ , బిసిరింగ్ టీం లు తలపడగా కొత్తూరు టీం విజయం సాధించింది.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న లోతుగెడ్డ



**కొత్తూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు యన్ యన్ కాలనీ చెందిన క్రైస్తవ సంఘం ఆహ్వానం మేరకు మండల పరిషత్ నేత,దేశంపార్టీ నాయకుడు యల్ తులసీ వర ప్రసాదరావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,దయ, ప్రేమ,తాత్వాలు బోధించి ప్రపంచ శాంతి కి కృషి చేసిన మహనీయులు అని అన్నారు. ఆయన సూక్తులు ప్రతిఒక్కరు ఆచరించాలన్నారు.ఈ సందర్భంగా క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. నిరుపేదలకు పాస్టర్ అందించిన నిత్యావసరాలు, బట్టలను తులసీ వర ప్రసాదరావు పంపిణీ చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులు తులసీ వరప్రసాదరావును సన్మానించారు.కార్యక్రమం లో యన్ యన్ కాలనీ కి చెందిన క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## పంచవ్యాప్తంగా జరుపుకుంటున్న పండగ క్రిస్మస్

: శాసన సభ్యులు గొండు శంకర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండగ క్రిస్టమస్ అని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం స్టేడియం ధరి సెయింట్ లూథరన్ చర్చ్ క్రిస్మస్ ప్రార్థనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శాంతి ,దయా, కరుణ, ప్రేమ ఒంటి తత్వాలను బోధించి ప్రపంచశాంతికి మార్గా నిర్దేశం చేసిన మహనీయులు యేసు క్రీస్తు అని, ఆయన పుట్టినరోజు సందరరేగా క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో 80 ఫీట్ నందు 20 సెంట్లు స్థలం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు కేటాయించామని , కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా తన వంతు క ృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలోనే కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలియజేశారు. సెయింట్ లూథరన్ చర్చకు వెళ్లే మార్గంలో రోడ్డు లేకపోవడంతో కమిటీ సభ్యులు విజ్ఞాపన మేరకు సిసి రహదారిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బరియల్ గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో సోలార్ లాంప్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సెయింట్ లూథరన్ చర్చ్ పాస్టర్ టి కిరణ్, ట్రెజరర్ హెన్రీ, జ్యోతి ఫెడ్రిక్, ఇతర కమిటీ సభ్యులు, చర్చ్ సంఘ సభ్యులు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శంకర ను శాలువతో సత్కరించి అభినందించారు. క్రిస్మస్ ప్రార్థనల్లో క్రైస్తవ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గా అరుణ్ కుమార్



**కొత్తూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఆగతముడి అరుణ్ కుమార్ ను పార్టీ అధిష్టానం నియమించింది. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు , మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అరుణ్ కుమార్ పేరును అధిష్టానానికి సిఫార్స్ చేశారు. మండలానికి చెందిన సీనియర్ నేత బైరాగి నాయుడు మండలంలో కీలకంగా వ్యవహ రించారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గా అరుణ్ కుమార్ నియామకం పట్ల జిల్లా తెలుగుదేశం నేతలకు మండల దేశం నాయకులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## మెట్టూరు క్రిస్మస్ వేడుకల్లో దేశం నేతలు

– క్రిష్టియన్స్ చర్చిలకు విరాళం అందిజేసిన దేశం సీనియర్ నేతగెడ్డవలస



**కొత్తూరు, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు పంచాయితీ కేంద్రం లో గల చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో దేశం సీనియర్ నేత పార్టీ కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, ఆయన అనుచరులు పాల్గొన్నారు. మెట్టూరు లో గల రెండు చర్చిలుఆయనకు ఆహ్వానం పలికారు. క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియసజేశారు. చర్చిలు అభివృద్ధి కి కొంత నగదు ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రైస్తవులకు ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద పండగ అని, ఏస్తూ క్రీస్తుబోధనలు ప్రపంచ శాంతి కి దోహద పడతాయని అన్నారు.కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అరుబోలు దశరథ రావు, గేదెల చంద్ర మౌళి,హాజరయ్యారు. దేశం నేత గెడ్డవలస కమలాకరరావు స్వీట్లు పంచిపెట్టారు.

# రాష్ట్ర పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలి

## - రాష్ట్ర పోటీలకు రగ్బీ జిల్లాస్థాయి జట్టు ఎంపికలు

## - రగ్బీ జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ




**టెక్కలి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** రగ్బీ రాష్ట్ర పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం అండర్ 15 ఇయర్స్ ఛాంపియన్షిప్ రాష్ట్ర పోటీలకు రగ్బీ జిల్లా స్థాయి జట్టును ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనుక్షణం తమ లక్ష్యం కోసం పోరాడాలని, పోటీలలో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారుల సత్తాని రాష్ట్రస్థాయిలో చాటి చూపాలని అన్నారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి బాయ్స్ అండ్ గర్ల్స్ సుమారుగా 225 క్రీడాకారులు హాజరైనట్లు జిల్లా రగ్బీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బాదాన నారాయణరావు తెలిపారు. మొత్తం టీం 24 మందికి (బాలురు 12 మంది బాలికలు 12) మంది ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులురాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ 29.12.2025 నుండి 30.12.2025 కర్నూలు జిల్లా ఆదర్శ విద్యా మందిర్ హై స్కూల్ కర్నూలులో పోటీలకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుల కర్నూలు వెళ్లడానికి క్రీడాకారులు దుస్తులు మరియు ప్రయాణ ఖర్చులు శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు డొంకన రామకృష్ణ అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శి పొన్నాడ పార్వతీశం, లోకేశ్వరరావు, పరశురాముడు, పి.జగదీష్, ఎస్.రమేష్,సత్యనారాయణ,జానకి,శ్యామలరావు, సీతయ్య, నర్మదా మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్ పాయ్ జయంతి వేడుకలు



**పలాస, డిసెంబరు 25, మేజర్‌న్యూస్:** భారతరత్న మాజీ ప్రధాని దివంగత నేత అటల్ బిహారీ వాజ్ పాయ్ 101 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల వాజ్ పాయ్ విగ్రహానికి స్థానిక బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పలాస నియోజకవర్గ బిజెపి నాయకులు,మండల అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వరరావు,మామిడి ప్రసాదరావు,మండల కార్యదర్శి బొండా శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠ రావు మాట్లాడుతూ ప్రధాని అందించిన సేవలను వివరించారు.కార్యక్రమంలో పలాస నియోజకవర్గ బిజెపి పూర్వ కన్వీనర్ రామానంద స్వామి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్కోజు ధర్మారావు, తమ్మినాన మాధవరావు మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన సుపరిపాలన అందించిన రాజనీతజ్ఞుడు వాజ్ పాయ్ అని అన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్యరాజు మోహన రాజు, మార్కెట్ కమిటీ సభ్యులు నర్తు రామారావు,ఎస్ సి మోర్చా నాయకులు గుంటు అప్పారావు, షణ్ముఖరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, కె పి రామన్న, బూర్జిపేట హరికృష్ణ,వజ్రపుకొత్తూరు మండలం పూర్వపు అధ్యక్షులు లచ్చుమయ్య, కే మహందాత, టౌన్ కార్యదర్శి కోశాధికారి కోమటూరు పాపారావు, సిహెచ్ కాశీ ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాకపల్లిలో భారీ కొండచిలువ హతం



**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని వాకపల్లి మెట్ట సమీపంలో గురువారం భారీ కొండ చిలువ ప్రత్యక్షమవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. పొలంలో పనులు చేసుకుంటున్న రైతులు సుమారు పది అడుగులకు పైగా పొడవున్న పామును గమనించి ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అనంతరం అప్రమత్తంగా వ్యవహరించిన వారు పామును హతమార్చారు. విషయం తెలిసిన గ్రామస్తులు సంఘటనా స్థలికి చేరుకుని వీక్షించారు. ఇంత పెద్ద పాము గ్రామంలో కనిపించడంతో స్థానికులలో చర్చనీయాంశంగా మారింది.

# పి ఆర్ అధికారులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే కొణతాల..



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ శాఖకు సంబంధించిన అధికారులతో సమీక్ష చేసి అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఇంతవరకు జరిగిన పనులు ఇకపై జరగబోవు పనుల సంబంధించిన విషయాలపై చర్చించి అధికారులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఇ , ఏఇలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో ధర్మాన రామ్ మనోహర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం గార పంచాయతీ లో ఉన్న బాపిస్ట్ చర్చ్ లో క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ వేడుకలకు యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు హాజరు అయినారు. మరియు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఆయనతో పాటు జిల్లా రాజా సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణ, మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, చింతల గడ్డియ్య, మార్పు దుర్గాప్రసాద్, పెదాలాపు శ్రీరాములు యువత మహిళలు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మునగపాక, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో గల గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, గంగాదేవి పేట గ్రామంలో క్రిస్మస్ వేడుకలలో అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పంపిణీ చేశారు, ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీ సెట్టి గంగ అప్పలనాయుడు, ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోనపల్లి రామమోహన్రావు, మాజీ ఎంపీటీసీ రాజాన బుజ్జిబాబు, టేకుపూడి సత్యనారాయణ, ద్వారం జానకి రామ్, పాస్టర్ జోసెఫ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొణతాల జన్మదిన వేడుకలులో క్రీడ పోటీలు



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జనవరి 4వ తేదీన జన్మదిన వారోత్సవాల వేడుకలు సందర్భంగా కూటమి నాయకులు ఏర్పాటుచేసిన పలు క్రీడా కార్యక్రమాలో భాగంగా గురువారం అనకాపల్లి మండలం కొత్తూరు జనసైనికులు ఆధ్వర్యంలో రామాపురం కాలనీ గ్రౌండ్లో నిర్వహించు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆర్గనైజర్స్ పందిరి సత్య గోవింద్, జ్యోతుల గణేష్, నీటిపల్లి రాజు కి అభినందనలు తెలిపారు. అనంతరం ఇరు టీములకి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభం చేశారు. అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 25 నుంచి జనవరి 3 వరకు నిర్వహించు మ్యాచ్ లో పాల్గొన్న 54 టీం ల పాల్గొంటున్నాయి. గెలుపొందిన విజేతలకు జనవరి 4న నిర్వహించబోయిన జన్మదిన వేడుకల్లో బహుమతులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రామ్కి



అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్ న్యూస్: ఏసుక్రీస్తు జనన్ని జరుపుకునే క్రైస్తవ పండుగ గా జరుపుకునే క్రిస్మస్ లో భాగంగా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల సెయింట్ పాల్ క్యాథలిక్ చర్చ్ మరియు 84 వార్డు సిరసపల్లిలో గల ఊటల మినిస్ట్రీ చర్చ్ లలో నిర్వహించు క్రిస్మస్ వేడుకలలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్చ్ పాస్టర్లు రాంకీ కి ప్రత్యేక ప్రార్థన చేసి ఆశీర్వాదం అందించారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**మెలియాపుట్టి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు నంబళ్ల వెంకటరావులు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం గొప్పిలి గ్రామంలో పలు సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు ఉన్నారు.

## టిడిపి జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ప్రతినిధిగా దువ్వాడ హేంబాబు చౌదరి




**పలాస, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** కళింగ సామాజిక వర్గంలో రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన దువ్వాడ హేంబాబు చౌదరికి టిడిపి అధిష్టానం శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించింది.గతంలో వైయస్సార్సీపీలో ఉన్నప్పుడు వజ్రపుకొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులుగా దువ్వాడ హేంబాబు చౌదరి కొంతకాలం ప్రాతినిధ్యం వహించారు. నాడు రాష్ట్ర మంత్రిగా కొనసాగిన డాక్టర్ సీదిరి అప్పలరాజుతో రాజకీయంగా విభేదించిన హేంబాబు చౌదరి తెలుగుదేశం పార్టీలో చేరారు.గడిచిన ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజయానికి దువ్వాడ హేంబాబు చౌదరి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ.. చాలా శ్రమించారు.కళింగ సామాజిక వర్గంలో కూడా నమ్మకమైన నాయకత్వంతో అంచలంచెలుగా హేంబాబు చౌదరి తన సామర్ధ్యాన్ని నిరూపించుకొని ఎదుగుతున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా టిడిపి అధిష్టానం ఆయన్ని నియమించడం పట్ల టిడిపి శ్రేణుల్లో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.ఒకప్పుడు దివంగత ఎమ్మెల్యే డాక్టర్ కొర్ల రేవతిపతి కి ప్రధాన అనుచరుడుగా సేవలందిస్తూ..పలాస నియోజకవర్గం తో పాటు టెక్కలి నియోజకవర్గంలో క్రియాశీలక రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు.ఏ రాజకీయ పార్టీలో ఉన్నా కూడా అధిష్టానం. అధినాయకత్వం అప్పగించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే కాక క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి దూకుడు ప్రదర్శించే యువ నాయకుడుగా ఆయనకు గుర్తింపు ఉంది.కాస్త ముక్కు సూటితనంతో మాటలు కటువుగా ఆడినప్పటికీ,కార్యక్రమాలను విజయవంతం చేయడానికి తన శక్తి సామర్థ్యాలు నిరూపించడమే కాకుండా నమ్మకమైన కార్య దీక్ష పరుడుగా గుర్తింపబడ్డారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచే రాజకీయ ప్రత్యర్థులను మట్టి కరిపించేందుకు ముందస్తు వ్యూహాలు పదును పెట్టేందుకు టిడిపి అధిష్టానం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఆయన సేవలు వినియోగించుకోవడానికి ఈ పదవి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతుంది. తనపై అధిష్టానం ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పార్టీ పదవి రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తనపై ఎంతో బాధ్యతలు ఉంచిందని,అందుకు తగ్గట్లు క్రమశిక్షణతో ఈ పదవికి న్యాయం చేస్తానని దువ్వాడ హేంబాబు చౌదరి స్పష్టం చేశారు.తనకు ఈ పార్టీ పదవికి సిఫార్సు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ తోపాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గ తెదేపా సమన్వయ కర్త వెంకన్న చౌదరి తోపాటు టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని హేంబాబు చౌదరి స్పష్టం చేశారు.

## కేంద్ర సహకార బ్యాంక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి



**కోటబొమ్మాళి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) కొత్త క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఆవిష్కరించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్. సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు, సత్యన్నారాయణ, వరప్రసాద్ తదితర పాల్గొన్నారు.

## నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు – నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రి**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.ఈ పథకాన్ని గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతరులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం అభినందనీయమైన విషయమన్నారు ,రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్, సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## బి. కింతాడలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**దేవరాపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కడిమి నాగేశ్వరరావు మాట్లాడుతూ మీ అందరి దయవల్ల, ప్రజలందరూ దయవల్ల ఒక అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించిన వెంటనే చర్చి పేరు మీద లక్ష రూపాయలు డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. దానిపై ప్రతి సంవత్సరం వచ్చే వడ్డీతో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చర్చి అభివృద్ధికి ఐదువేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రభుదాస్, కిషోర్, వియ్యపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా ఎంవీఆర్ ను కలిసిన క్రైస్తవ మత పెద్దలు



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఎం.వి.ఆర్ ను గురువారం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు నర్సింగరావుపేటలో గల ఎంవి ఆర్ కార్యాలయంలో ఆయనను కలిసి తమ ఆశీర్వాదం అందించి స్వీట్ బాక్సును అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినమని అన్నారు.యేసుక్రీస్తు జననం రాజమహల్ లోనో, బంగారు భవనాల్లోనో జరగలేదని, సామాన్యుల మధ్య పశువుల పాకలో ఆయన జన్మించడం ద్వారా అహంకారం కంటే 'వినయం' గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ఈ క్రిస్మస్ మరియు రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.?తనను కలిసిన క్రైస్తవ మత పెద్దలు పాస్టర్స్ కు ఎం వి ఆర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంవిఆర్ ను కలిసిన వారిలో సంతోష్ ఈ కార్యక్రమంలో వాక్యం పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనం పై స్వామి



**నక్కపల్లి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఉపమాక గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తం గా వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామిఅశ్వ వాహనం పై భక్తులకు దర్శమించారు. గురువారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రమములు నిర్వహించిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనము పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ సర్వాంగ శోభితంగా అలంకరించి మేళతాళములతోనూ భాజా భజంత్రీలతోనూ స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు.

## కొత్తపేట చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ

: ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో క్రైస్తవ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో కిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినమని ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార. పేర్కొన్నారు. బుధవారం ఉదయం కొత్తపేట.ప్రాంతంలో చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా చర్చ్ పెద్దలు, పాస్టర్లు ఎమ్మెల్యే. సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జననం రాజమహల్ లోనో, బంగారు భవనాల్లోనో జరగలేదని, సామాన్యుల మధ్య పశువుల పాకలో ఆయన జన్మించడం ద్వారా అహంకారం కంటే 'వినయం' గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివ ృద్ధికి, చర్చిల నిర్మాణానికి, మరియు పండుగ కానుకలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్ మరియు రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాక్యం పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు కూటమి నాయకులు. పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**పలాస, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పలాస నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త వై వెంకన్న చౌదరి గురువారం పరామర్శించారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిది హడ్కో కాలనీ కి చెందిన గార రమణమ్మ, పలాస మండలం వీర రామచంద్రాపురం గ్రామానికి చెందిన పైడి తారకేశ్వరరావు,పెద్ద నారాయణపురం గ్రామానికి చెందిన నిమ్మాన సాయమ్మ,లొడగల కృష్ణమూర్తి,వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి గ్రామానికి చెందిన మామిడి అప్పారావు,బందాపు సాయమ్మ వారి కుటుంబ సభ్యులను కలిసి వెంకన్న చౌదరి పరామర్శించారు.మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఆయన వెంట పీరికట్ల విఠల్ రావు,మల్లా శ్రీనివాసరావు,గాలి కృష్ణారావు,టంకాల రవి శంకర్ గుప్తా,పైల చక్రధర్,కొర్ల విష్ణు తదితరులు ఉన్నారు

## వాక్యం మాంసమై లోకానికి వెలుగైన వేళ క్రిస్మస్

- ఫెలిదెలిఫియా చర్చిలో భక్తి వైభవంగా వేడుకలు



**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అచ్యుతాపురంలోని ఫెలిదెలిఫియా ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో జరిగిన ప్రత్యేక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. చర్చి ప్రాంగణం దీపాల కాంతులతో, పండుగ శోభను చాటే అలంకరణలతో కళకళలాడింది. శ్యామ్ ఫర్ మ్యూజికల్ చిన్ను ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కార్యక్రమాల్లో యువతీ యువకులు ప్రదర్శించిన భక్తిగీతాలు, న ృత్యాలు, నాటికలు క్రిస్మస్ సందేశాన్ని హ ృదయాలకు హత్తుకునేలా వినిపించాయి. ప్రేమ, క్షమ, త్యాగం వంటి క్రీస్తు బోధనలను కళా రూపంలో ప్రతిబింబిస్తూ ఈ ప్రదర్శనలు వేడుకలకు మరింత వైభవం చేకూర్చాయి. ఈ సందరరేగా పాస్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ, "వాక్యం మాంసమై మన మధ్య నివసించిన ఘట్టమే క్రిస్మస్" అని బైబిల్ బోధనను గుర్తు చేశారు. దేవుడు మానవ రూపంలో లోకానికి వచ్చి ప్రేమ, శాంతి, రక్షణ మార్గాన్ని చూపడమే క్రిస్మస్ పండుగ యొక్క అసలైన సారమని పేర్కొన్నారు. క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవా భావనలను జీవితంలో ఆచరించినప్పుడే సమాజంలో నిజమైన శాంతి, ఐక్యత నెలకొంటాయని తెలిపారు. క్రీస్తు చూపిన మార్గంలో నడిచినప్పుడే మానవత్వం వికసిస్తుందని అన్నారు. అనంతరం పాస్టర్ సుజాతమ్మ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొవ్వొత్తుల వెలుగులతో చర్చి ప్రాంగణం కాంతివంతంగా మెరిసింది. వేడుకల ముగింపులో భక్తులు పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

## జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానంలో చాందిని



**మెలియాపుట్టి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మెలియా పుట్టి మండలం కరజాడ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో ఈ .చాందిని ప్రథమ స్థానం 5000రూపాయలు నగదు అవార్డు ,ప్రగడ శ్రావ్య వ్యాస రచన లో తెలుగు లో ద్వితీయ 3000రూపాయలు నగదు అవార్డు,పల్లి పవన్ కుమార్ ఇంగ్లీష్ వ్యాస రచన ద్వితీయ స్థానాన్ని 3000 నగదుఅవార్డు ప్రశంసా పత్రాలు జ్ఞాపిక లను వినియోగ దారుల కమీషన్ న్యాయమూర్తి ఆర్ .చిరంజీవి ,జిల్లా విద్యా శాఖ అధికారీ ఏ .రవిబాబు, పౌర సరఫరా శాఖ అధికారీ జి .సూర్య ప్రకాశ రావు లు నిన్న శ్రీకాకుళములో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమములో అందజేశారు.విద్యార్థులు ఎంపిక పట్ల మరియు వారిని శిక్షణ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్ ఎల్ .వెంకటాచలం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి .వి. రమణ మూర్తి, ఎంఈఓ లు.ఎస్ . దేవేంద్రరావు,మల్లారెడ్డి పద్మనాభం పాఠశాల సిబ్బంది అభినందలు తెలిపారు.

## భజన కార్యక్రమాలు పోటీలు పాస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. అచ్యుతాపురం మండలం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద జిల్లా స్థాయి భజన పోటీలు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పంపులెట్స్ ఆవిష్కరణగులాపల్లి స్వయంబుగా వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామీ వారి 30 12 2025 న వైకుంఠ ఏకాదశి సుభసందరమేుగా జరుగు కార్యక్రమాలకు ఎమ్మెల్యే.సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా పంపులెట్స్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది ఈ భజన పోటీలకు వివిధ గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో భజన బ ృందాలు, భక్తులు విచేయుచున్నారు ఈ పాంపులెట్స్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆలయ కమిటీ తదిరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం అనకాపల్లి బిర్జు రోడ్లను పరిశీలిస్తున్న

: కార్పొరేషన్ డైరెక్టర్ బొందల శ్యామ్



**అచ్చుతాపురం, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం లో జరుగుతున్న బ్రిడ్జ్ పనుల్ని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాలు మేరకు రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల శ్యామ్

## డోల సీతారాములు నాయుడు విగ్రహానికి నివాళులు అర్పించిన

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, డిసెంబర్ 25, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, పోలాకి జంక్షన్లో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ డోల సీతారాములు నాయుడు 94 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పుటలనాయుడు, పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, చిట్టి సింహాచలం మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.